Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 170 పేజీలు - 08
మంగళవారం, సెప్టెంబర్ 12, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## తెలంగాణలో సెప్టెంబర్ 17 హీటెక్

### మూడు పార్టీల పోటాపోటీ సభలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో సెప్టెంబర్ 17 సెగ రాజుకుంది. అధికార, ప్రతిపక్షాలన్నీ బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించాయి. బీజేపీ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో సభ నిర్వహిస్తోంది. ఇందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాని ముఖ్య అతిథిగా తీసుకురావాలని యోచిస్తోంది. ఇక, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవం పేరుతో వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్న ఆ పార్టీ సోనియాగాంధీ నేతృత్వంలో తుక్కుగూడలో ఈ నెల 17న భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది. ఇప్పుడు బీఆర్ఎస్ కూడా జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడు పార్టీల పోటాపోటీ సభలతో సెప్టెంబర్ 17న ఏం జరగబోతోందన్న టెన్షన్ రాజకీయ వర్గాల్లో నెలకొంది. సెప్టెంబరు 17న జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించబోతున్న బీఆర్ఎస్ పార్టీ పరంగా ఈ వేడుకలు నిర్వహించాలని నాయకులకు పిలుపునిచ్చింది.

6లో ▶

## జమిలి ఎన్నికల వెనుక
# భారీ ప్లాన్
### - 5 రాష్ట్రాల ఎన్నికల వాయిదా..?



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్రం ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే దేశం-ఒకే ఎన్నికల పేరుతో జపం చేస్తోంది. జమిలి ఎన్నికల నిర్వహణ ద్వారా భారీ ఎత్తున వ్యయం, సమయం ఆదా అవుతుందని నమ్మబలుకుతోంది. కానీ ఈ ప్లాన్ వెనుక అంతకుమించిన భారీ వ్యూహం దాగి ఉందనే ప్రచారం జాతీయ స్థాయిలో జరుగుతోంది. తాజాగా ఇదే అంశంపై సుప్రీంకోర్టులో ప్రఖ్యాత లాయర్ ప్రశాంత్ భూషణ్ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది చివర్లో జరగాల్సిన ఐదు రాష్ట్రాల ఎన్నికలను వాయిదా వేసేందుకే ఈ కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ ఏడాది చివర్లో తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్ ఘఢ్,

6లో ▶

## చంద్రబాబు అరెస్టుకు
# భయపడం

- రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా చంద్రబాబు
- రాజమండ్రిలోనే మకాం వేసిన నారా లోకేష్
- తమ న్యాయపోరాటం కొనసాగుతుందని స్పష్టీకరణ
- తమ కుటుంబం ఇప్పటికీ షాక్ లోనే ఉందని వెల్లడి
- కేంద్రం పాత్ర తెలీదన్న లోకేష్
- నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

6లో ▶



## చంద్రబాబు హౌస్ అరెస్టు
# పిటిషన్‌లో ట్విస్ట్

- చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్
- ఏసీబీ కోర్టులో వాడీవేడీగా వాదనలు
- జైల్లో కరుడుగట్టిన నేరగాళ్లు ఉన్నారన్న చంద్రబాబు లాయర్
- ఇంట్లో కంటే జైల్లోనే సేఫ్ అంటున్న సీఐడీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జైలు రిమాండ్‌ను హౌస్ కస్టడీ రిమాండ్‌కు మార్చాలని దాఖలైన పిటిషన్‌పై వాడీవేడీగా వాదనలు జరిగాయి. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించగా చంద్రబాబు నాయుడు తరఫున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సోమవారం (సెప్టెంబర్ 11) మూడు విడతలుగా వాదనలు కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రతపై ఆయన తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా ఆందోళన వ్యక్తం చేశారు. జైలులో ఆయనకు ప్రమాదం పొంచి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కరుడుగట్టిన నేరస్థులు, ఆయుధాలు వాడిన నేరస్థులు అదే జైల్లో ఉన్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడుకి ముప్పు ఉన్న నేపథ్యంలోనే కేంద్రం ఎన్ఎస్‌జీ భద్రత కల్పించారని గుర్తుచేశారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని వివరించారు. హౌస్ రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును న్యాయస్థానికి సిద్ధార్థ్ లూథ్రా వివరించారు. రిమాండ్‌ను హౌస్ రిమాండ్‌గా మార్చాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబుకు ఇంట్లో కంటే జైల్లోనే సెక్యూరిటీ ఉంటుందని సీఐడీ తరఫున

6లో ▶

## మెడికల్ కాలేజీల్లో
# "స్థానిక రిజర్వేషన్"
### - తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో 'స్థానిక' విద్యార్థులకు రిజర్వేషన్ అంశంపై సెప్టెంబరు 11న హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. స్థానిక విద్యార్థులకు రిజర్వేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఈ సందర్భంగా న్యాయస్థానం సమర్థించింది. కాంపిటెంట్ అథారిటీ కోటా సీట్లన్నీ రాష్ట్ర విద్యార్థులకేనని ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆలిండియా కోటాలో 15 శాతం పోగా మిగిలినవన్నీ తెలంగాణ వారికేనని ప్రభుత్వం పేర్కొంది. ఈ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్తగా

6లో ▶

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే
# సీతా దయాకర్ రెడ్డి
### - 3 నియోజకవర్గాల నుంచి భారీ చేరికలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టీడీపీ మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం గాంధీభవన్ కు వచ్చిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి.. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో

6లో ▶



## 'హరితహారం' అద్భుత ఫలితాలను ఇస్తోంది
### - సీఎం కేసీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం అన్ని వర్గాల ప్రజల సహకారంతో అడవుల పునరుద్ధరణ, పచ్చదనాన్ని పెంచడంలో అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అన్నారు. ఈ దిశగా రాష్ట్ర అటవీ శాఖ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆయన తన సందేశంలో తెలంగాణ రాష్ట్రంలో 33 శాతం పచ్చదనం హరితహారం లక్ష్యాన్ని సాధించే వరకు అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అడవులు, పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని ఊహించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. పర్యావరణ పరిరక్షణ

6లో ▶

## దొంగే దొంగ అన్నట్లుంది
# కేటీఆర్ తీరు
### - వైఎస్ షర్మిల సెటైర్లు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైఎస్ షర్మిల సీఎం కేసీఆర్ ఫ్యామిలీని లక్ష్యంగా చేస్తూ మరోసారి తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఈసారి మంత్రి కేటీఆర్‌పై ఘాటుగా స్పందించారు. కుటిల యత్నాలతో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, విచ్ఛిన్నకర కర శక్తుల్ని తిప్పికొట్టాలని దొర చెప్తూ ఉంటారని అన్నారు. ఆ విచ్ఛిన్నకర శక్తులు మీరే కదా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం పేరుతో వేల ఎకరాలు కాజేశారని ఆరోపించారు. నీళ్లు, నిధులను సొంత

6లో ▶

# చంద్రబాబుపై మరో కేసు

- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో పీటీ వారెంట్
- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు మార్పులపై ఆరోపణలు
- మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు
- ఏ 6గా నారా లోకేశ్‌ను చేర్చిన సీఐడీ అధికారులు

అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరో షాక్ తగిలింది. ఏసీబీ కోర్టులో సీఐడీ మరో పిటిషన

6లో ▶

# పేదలకు వరం సీఎం సహాయనిది

**- ప్రభుత్వ విప్ గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ. 11.65 లక్షల ఆర్ధిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనారోగ్యంకు గురై,ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. వైద్య చికిత్స కి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, ప్రసాద్ ,జనార్దన్, బాబు మోహన్ మల్లేష్,శ్రావణి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తాం

**- కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా లక్ష్యంగా పనిచేస్తున్నామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీలో చేపడుతున్నటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి సోమవారం పాదయాత్ర చేసి పరిశీలించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేసారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,కాలనీ వాసులు వివేక్,ప్రసాద్,విట్టల్, పీవీ రావు, వర్మ, శ్రీనివాస్, కృష్ణన్, మునికృష్ణ, ఆంజనేయులు,అర్ ఎస్ రెడ్డి, ఈశ్వర ప్రసాద్, సతీష్ ,శ్రీకాంత్, రవి, నాగేశ్వర్ రావు, సైదేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమ్మెలో జిల్లా అధ్యక్షురాలు వనజాదేవి జిల్లా కమిటీ సభ్యుడు

**: బూడిది గణేష్**



మంథని (ప్రశ్న న్యూస్ ) అంగన్వాడి ఉద్యోగుల పై రాష్ట్ర ప్రభుత్వ వేధింపులు ఆపాలి ఈరోజు నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడి ఉద్యోగుల సమ్మె మంథని ఐ సి డి ఎస్ ప్రాజెక్టు కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జేఏసీ నాయకులు ఈ జ్యోతి సి ఐ టి యు రాజారత్నం ఏఐటీయూసీ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి వనజ రాణి బి గణేష్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చట్ట ప్రకారం సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెను విచ్చిన్నం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఉసిగొల్పి సెంట్ అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టడం నిరంకుశ చర్య గా పేర్కొన్నారు అంగన్వాడి ఉద్యోగులు వెట్టిచేయాలి గాని హక్కులు అడగొద్దు అని ప్రశ్నించారు అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ పని భారం తగ్గించాలని పెండింగ్లో ఉన్న టి ఏ డి ఏ లు చెల్లించాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అంగన్వాడి ఉద్యోగులను ఉద్యోగులపై వేధింపులు ఆపి అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో కే శోభ స్వరూప కృష్ణకుమారి సుగుణ సులోచన రజిత హరిత అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

# శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, కర్నూల్ వాస్తవ్యులు కే. వి. రేవతి 1,00,000/-ఆలయ పర్యవేక్షకులు టీ. హిమబిందు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

**- బారీగా చేరుతున్న కాంగ్రెస్‌శ్రేణులు**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హర్ మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా మంథని మండలం ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ దంకరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద గట్టయ్య, మేకల తిరుపతి మరియు సుమారు 100 మంది కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు మరియు మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. మంథని మండలంలోని ఎగ్లాస్ పూర్ గ్రామంలో మంథని భీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్బంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, ఖాయమని తెలిపారు.

# సందయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**- నేత్రదానం,విద్యాదానం, అన్నదానం, రక్తదానం లాంటివి ప్రతి మనిషి ఆచరించాలని సూచించిన ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్**

**- నిత్యం నియోజకవర్గంలో ఏదో ఒకచోట ట్రస్టు సేవలు కొనసాగుతుంటాయి అందరూ సద్వినియోపరుచుకోవాలి ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వని చేసుకోవాలని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే మరబోయిన బిక్షపతి యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని గోపి నగర్, బాపూనగర్,నెహ్రూ నగర్,బస్తీ వాసుల సౌలభ్యం కోసం పోచమ్మ టెంపుల్ వద్ద సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్, సెక్రటరీ రవి కుమార్ యాదవ్ లు ప్రారంభించారు. ఈ కంటి పరీక్షల శిబిరంలో దాదాపు 500 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి తన స్థాయికి తగ్గట్టుగా ఏదో ఒక సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఇతరులకు ఉపయోగపడే నేత్రదానం లాంటి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. అంధకారంలో ఉన బ్రతుకులకు కొత్త వెలుగులు నింపాలని బిక్షపతి యాదవ్ సూచించారు. అందులో భాగంగానే మా ట్రస్టు ద్వారా నేత్రానికి సంబంధించిన అద్దాలను పంపిణీ చేసి కంటికి సురక్షితంగా కాపాడుకోవాలని డాక్టర్లచే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష్, చంద్రమోహన్, సూరి, ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి ఝాన్సీ, నరసింహ, వినయ్, అశోక్, హరీష్, సుశీల లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ అభినందనియం ప్రభుత్వ విప్ గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మట్టి వినాయకులను పూజిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదామనివి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయకుల ప్రతిమలను సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాంప్ కార్యలయంలో ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని, హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని, గత 8 సంవత్సారాలుగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినదించారు. మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడుకుందామని, చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను, స్వగృహం ప్రాంగణంలోనే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరారు. పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు.

తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 5 వేల మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, ప్రసాద్, జనార్దన్, బాబు మోహన్ మల్లేష్, శ్రావణి రెడ్డి, నవాజ్, కుమార్, శంకర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఐలి ప్రసాద్. వర్కింగ్ ప్రెసిడెంట్ గా బూడిది శంకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఐలీ ప్రసాద్ , మంథని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకమైన బూడిద శంకర్ ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందివారికి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు. పార్టీ కండువా కప్పి అభినందించారునియామకమైన ఐలి ప్రసాద్, బూడిద శంకర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి , మాజీ స్పీకర్ శ్రీపాద రావుకి విగ్రహాలకు పూలమాల వేసి నివాలులు అర్పించారు అనంతరం వారు ఇద్దరు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విదనాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఐలి ప్రసాద్, బూడిద శంకర్ లు పేర్కొన్నారు మాపై నమ్మకం ఉంచి నియమాకము చేసిన ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబుకి , శ్రీను బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు మా నియామకానికి సహకరించిన మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధికారులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన సమ్మె సక్సస్

**ఉద్యోగులపై వేధింపులు ఆపాలి**

**లేనిపక్షంలో రాష్ట వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తాం**

**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం, ఐసీడీస్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ సమ్మె విచ్చినం చేసే కుట్ర చేస్తున్నారని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు అన్నారు. రాష్ట్ర వ్యాపిత సమ్మె లో భాగంగా నర్సాపూర్ లో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు అనేక ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో గ్రామాలలో ప్రధాన భూమికగా పనిచేస్తున్న తమ కష్టాలు మాత్రం ప్రభుత్వం తీర్చడంలో విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు ప్రభుత్వాన్ని కోరిన సమస్యలు పరిష్కరించడంలో మొగ్గ చూపకపోవడంతోనే రాష్ట్రంలో జేఏసీ గా ఏర్పడి నేటి నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మెను విచ్చినం చేయడం కోసం సెంటర్లు అధికారులే తాళాలు పగలకొట్టి నడపడం ఏంటని ప్రశ్నించారు. ఏది ఏమైనా సమ్మె తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. ప్రధానంగా అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు 26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, ఆయాకు 5లక్షలు ఇవ్వాలని కోరారు. వేతనంలో సగం పెన్షన్, ప్రమాద బీమా సౌకర్యం వాటితో పాటు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెలిస్తూ సమ్మె నోటీస్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి సమ్మె నోటీస్ చట్ట ప్రకారం అందించామని అన్నారు. కార్మికుల హక్కుగా సమ్మె చేస్తుంటే కావాలని అధికారులు వేధింపులకు గురిచేస్తు, ఉద్యోగులను భయబ్రాంతులకు గురిచేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ సమ్మె లో అన్నపూర్ణ, విజయ, వరలక్ష్మి, ఫారీదా, సువర్ణ, ధనలక్ష్మి, విజయ, మంజుల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**- ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి**

**- సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

**- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్**

**- టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని టీ పీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులను గౌరవించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. సోమవారం నర్సాపూర్ లోని చాముండేశ్వరి ఫంక్షన్ హాల్లో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ అజ్ఞానమనే చీకటిని తొలగించి విజ్ఞానం వైపు నడిపించేది గురువులన్నారు. దేశ భవిష్యత్తుకు, మంచి సమాజ స్థాపనకు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది అందించాలన్నారు. పాఠ్య పుస్తకాలనే కాక, లోకజ్ఞానాన్ని, సంస్కారాన్ని నేర్పి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనన్నారు.

ప్రతి విద్యార్థిని ఉన్నతంగా తీర్చిదిద్దే గురువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతిసురేష్ నాయక్, నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, నాయకులు నర్సింగ్ రావు, రాధాకృష్ణ గౌడ్, శ్రీశైలం, ఉదయ్, రషీద్, అజ్మత్ మరియు కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగు తీసిన ప్రాణం

## ఎక్స్‌ట్రా పెరుగు అడిగినందుకు దాడి

- కస్టమర్ ని కొట్టి చంపిన హోటల్ సిబ్బంది
- గొడవ తర్వాత పోలిసు స్టేషన్ కు తరలించిన పోలీసులు
- స్పృహ తప్పి పడిపోయిన బాధితుడు
- చికిత్స పొందుతూ మృతి
- పోలీసులతోపాటు హోటల్ సిబ్బందిపై కుటుంబసభ్యుల ఆగ్రహం





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బిర్యానీ తినేందుకని హోటల్ కు వెళ్లాడో వ్యక్తి. ఎక్స్ ట్రా పెరుగు తీసుకురమ్మని సిబ్బందిని అడగడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం చేసుకుంది. అదికాస్తా ఎక్కువవడంతో సిబ్బంది అంతా కలిసి అతడిపై దాడి చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లాక వ్యక్తి స్పృహ తప్పి పడిపోయాడు. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందతూ అతడు మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చాంద్రాయణగుట్టకు చెందిన లియాకత్ అనే వ్యక్తి బిర్యానీ తినేందుకు స్థానికంగా ఉన్న హోటల్ కు వెళ్లాడు. అక్కడే బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నాడు. అయితే తనకు పెరుగు చాలకపోవడంతో ఎక్స్ ట్రా పెరుగు కావాలని సిబ్బందిని కోరాడు. ఈక్రమంలోనే ఇద్దరి మధ్య గొడవ జరిగింది. చినికి చినికి గాలి వానలా మారింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అయితే స్థానికుల సాయంతో గొడవ జరుగుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు హోటల్ కు చేరుకున్నారు. లియాకత్ తో పాటు హోటల్ సిబ్బందిని కూడా పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే ఇంతలోనే లియాకత్ స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో పోలీసులు వెంటనే లియాకత్ ను స్థానిక డెక్కన్ హాస్పిటల్ కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ లియాకత్ మృతి చెందాడు. ఆ తర్వాత పోలీసులు కేసు నమోదు చేసుకొని లియాకత్ మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. అనంతరం లియాకత్ కుటుంబ సభ్యులతో పాటు అతడి స్నేహితులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన అతడి స్నేహితులు డెక్కన్ హాస్పిటల్ వద్ద ఆందోళన చేశారు. దాడి జరిగిన తర్వాత ఆసుపత్రికి తరలించకుండా పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లడంతోనే లియకత్ మృతి చెందాడని ఆరోపించారు. పోలీసులతోపాటు హోటల్ సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఐఎం ఎమ్మెల్సీకి మీర్జా రెహమత్ బేగ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వచ్చి ఘటన తాలూకు వివరాలు తెలుసుకున్నారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసులను కోరారు. అయితే లియాకత్ పై దాడికి పాల్పడన సిబ్బందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

### మూడు నెలల క్రితం కూడా ఇలాంటి ఘటనే..

చికెన్ పకోడీలో కారం ఎక్కువైంది అని చెప్పినందుకు వినియోగదారుడిపై కత్తితో దాడికి పాల్పడ్డాడో హోటల్ నిర్వాహకుడు. ఈ ఘటన హైదరాబాద్ లోని కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కే.పీ.హెచ్.బీ కాలనీలో నివసించే నాగార్జున గత రాత్రి 9వ ఫేజులోని జే.ఎస్ చికెన్ పకోడీ సెంటర్ కు వెళ్లాడు. తనకు నచ్చిన ఆర్డర్ ఇచ్చాడు. రాగానే ఆవురావురుమంటూ తినాలనుకున్నాడు. ఓ ముక్క తీసి నోట్లో పెట్టుకోగానే కారం నషాలానికి అంటింది. దీంతో వెంటనే నాగార్జున చికెన్ పకోడీలో కారం ఎక్కువ అయిందని హోటల్ నిర్వాహకుడికి చెప్పాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన హోటల్ నిర్వాహకుడు జీవన్ తింటే తిను లేదంటే వెళ్లిపో అంటూ దూషించాడు. కారం ఎక్కువైంది అన్నందుకే ఇలా మాట్లాడతావా అంటూ నాగార్జున వాదనకు దిగాడు. దీంతో జీవన్ కత్తితో దాడికి దిగాడు. ఈక్రమంలోనే నాగార్జునను తీసుకెళ్లేందుకు వచ్చిన ఆయన స్నేహితుడు ప్రణీత్ వారిని ఆపేందుకు వెళ్లాడు. దురదృష్టవశాత్తు ప్రణీత్ చేయి తెగింది. తీవ్ర గాయం అయింది. విషయం గుర్తించిన స్థానికులు అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాధితుడు ప్రణీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### హోటల్ టిఫిన్ సెంటర్ల గూండాయిజం..

హోటల్ టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు కస్టమర్లపై దాడులకు పాల్పడుతున్నారు.

ఏమైనా ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బహిరంగంగా దాడులకు దిగుతున్నారు అంటే చాలా హోటళ్లకు టిఫిన్ సెంటర్లకు జిహెచ్ఎంసి నుండి అనుమతులు లేవు అయినా మన అధికారులు చర్యలు తీసుకోరు లంచాలు తీసుకుంటారు అదే వాళ్ళ ధైర్యం.

ఇటీవల ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫుట్పాత్ పై బిర్యానీ అమ్ముతున్న ఓ వ్యక్తి జర్నలిస్టు పైన దాడి చేసిన ఎస్ఆర్ నగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా సరిగ్గా రాయకపోవడం చూస్తుంటే పోలీసులు కూడా బాధ్యతారాహిత్యం గా విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేని హోటల్లో టిఫిన్ సెంటర్లు క్రీ పాయింట్లు, ఫుట్ పాత్ బిరియాని సెంటర్ల ను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

**హైదరాబాద్ :** జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని హైదరబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్మారక చిహ్నం వద్ద మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీరమరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృధా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. విధి నిర్వహణలో అటవీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో 1984వ సంవత్సరం నుండి ఇప్పటివరకు మన రాష్ట్రంలో 22 మంది తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం చాలా బాధకరమన్నారు. విధి నిర్వహణలో అశువులు బాసిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. అటవీ సంపదను రక్షించేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అటవీ శాఖ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని అభినందించారు. అటవీ సంపద పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భద్రాది ? కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు గతేడాది నవంబర్ 22న గుత్తికోయల చేతిలో ప్రాణాలు కొల్పోయారని, అడవుల సంరక్షణ కోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. శ్రీనివాస రావు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడిందని, సీయం కేసీఆర్ గారు మానవత దృక్పథంతో శ్రీనివాస రావు సతీమణి నాలగక్ష్మికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం కల్పించారని తెలిపారు. అంతేకాకుండా రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు ఖమ్మం జిల్లాలో 500 గజాల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రకృతి ప్రసాదించిన వన సంపదను రేపటి మన భవిష్యత్తు, భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు?. అటవీ శాఖ ఆద్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. 2022- 2023వ సంవత్సరంలో అటవీ రక్షణలో భాగంగా అటవీ అధికారులు 79,735 కేసులను నమోదు చేసి, రూ. 43.56 కోట్ల జరిమానాను విధించారు. రూ. 7.31 కోట్ల విలువ చేసే కలపను స్వాధీనం చేసుకున్నారు. 15,122 వాహనాలను జప్తు చేశారు. 12,019 అటవీ భూ ఆక్రమణ కేసులు నమోదు చేశారు.

అంతేకాకుండా అటవీ ప్రాంతంలో చెట్లను నరికిన అగంతకులపై 26,408 కేసులు నమోదు చేసి రూ. 57.81 కోట్ల విలువ చేసే కలపను స్వాదీనం చేసుకున్నారు. ఇక అటవీ శాఖను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగులను, సిబ్బంది నియామకాలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తోంది. గతేడాది 1393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల (ఈబా'బ), 14 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు (ఈఖీూ'బ) ఉద్యోగాల నియామకాలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. అదేవిధంగా అటవీ అధికారులు, సిబ్బందికి 2,181 వాహనాలను సమకూర్చింది. జంగిల్ బచావో ? జంగిల్ బడావో నినాదం ద్వారా ఇప్పటికే ఉన్న అడవుల రక్షణతో పాటు క్షీణించిన అడవుల పునరుజ్జీవనం కొరకు ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున చర్యలు తీసుకొంటున్నాం అని మంత్రి ఇంద్రరణ్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆదేశాల మేరకు అడవుల రక్షణ, స్మగ్లింగ్ ను అరికట్టడం కోసం అనేక సమగ్ర చర్యలు ప్రారంభించబడ్డాయి. శాఖాహార జంతువుల కోసం 1806.11 హెక్టార్ల విస్తీర్ణంలో సహజ గడ్డి క్షేత్రాలను అభివృద్ధి చేయడం, వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు సోలార్ పంప్ సెట్లు, సాసర్ పిట్స్ ఏర్పాటు చేయడం, అడవి సరిహద్దులు సరి చూసుకొని పెంపుడు జంతువులు, పశువులను నియంత్రించేందుకు 10,732 కి.మీ పొడవున కందకాల ఏర్పాటులో అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బంది కృషి అభినందనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "తెలంగాణకు హరితహార కార్యక్రమం" ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 290 కోట్లకు పైగా మొక్కలను నాటాం. మీరు చేసిన కృషి వల్ల పచ్చదనం పెంపులో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు మన రాష్ట్రం సొంతం చేసుకుందని చెప్పారు. వీటితో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట తప్పకుండా?.. ఏళ్ల తరబడి అడవినే నమ్ముకున్న ఆదివాసీ, గిరిజన బిడ్డలకు భూమి హక్కు కల్పిస్తూ పోడు పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష యాభై వేల గిరిజన కుటుంబాలకు 4.06 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు అందజేస్తున్నాం. పట్టాలతోనే సరిపెట్టకుండా రైతుబంధు, రైతుబీమా పథకాలనూ అమలు చేస్తున్నామని అన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారం వల్ల గిరిపుత్రులకు- అటవీ సిబ్బందికి మధ్య ఘర్షణ వాతావరణాన్ని నివారించగలిగించామని.. భవిష్యత్ లో అటవీ భూములు అన్యక్రాంతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వెల్లడించారు

# ఏపీ వ్యాప్తంగా టీడీపీ నిరసనలు

**విజయవాడ :** స్కిల్ డెవలప్మెంట్ కేసులో రిమాండ్‌కు వెళ్ళిన టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతూ టిడిపి బంద్‌కు పిలుపు నిచ్చింది. ఆందోళనలు నిలువరించేందుకు రాష్ట్రంవ్యాప్తంగా ప్రభుత్వం 144 సెక్షన్‌ను అమల్లోకి తెచ్చింది. ఉదయం నుంచి చాలా ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తుగా టిడిపి నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేయగా, మరికొందరు నిరసన వ్యక్తం చేసేందుకు రోడ్డుపైకి వచ్చారు. వారిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్స్ కు తరలించారు.. మూడు రోజులుగా హౌస్ అరెస్ట్ చేస్తూ తన ఇంటి చుట్టూ బ్యారికేడ్లు పెడుతూ ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈరోజు తన ఇంటికి వచ్చిన పోలీసులతో ఆయన గొడవ పడ్డారు. హౌస్ అరెస్టు నోటీస్‌ను తిరస్కరించారు. మూడు రోజులుగా మాగుంట లేఔట్‌లో బారికేడ్లతో రాకపోకలను నిలిపివేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఫైర్ అయ్యారు కోటంరెడ్డి. తనను అరెస్ట్ చేయాలని, తానే స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్‌కి వస్తానని, తనను లాకప్‌లో పెట్టాలని అన్నారు. కనీసం పని వారిని కూడా తన ఇంట్లోకి రానివ్వడంలేదని, ఇదెక్కడి అన్యాయమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పరిటాల సునీతను తెల్లవారుజామున నాలుగు గంటలకే హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. వెంకటరాపురంలో పరిటాల సునీత ఇంటిని చుట్టుముట్టి ఎవర్నీ బయటకు రానీయలేదు. బయటవారిని కూడా లోపలికి పంపించడం లేదు. పోలీసుల కళ్లు గప్పి నిర్బంధాన్ని దాటుకొని పరిటాల సునీత బయటకు వచ్చారు. పోలీసులు అడ్డుకుంటున్నా ముందుకు వెళ్తేందుకు యత్నించారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా పరిటాల సునీత నిరసన ప్రదర్శన చేశారు. చిత్తూరు జిల్లా చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

బంద్ రోజు ఆర్టీసీ బస్సు డిపో నుంచి బయటకు రావడంతో ఆగ్రహించి టిడిపి శ్రేణులు బస్సు అద్దాలు పగలకొట్టారు. దీంతో పోలీసులకు, టిడిపి శ్రేణులకు మధ్య వాగ్వాదం జరిగింది. టిడిపి శ్రేణులను అరెస్టు చేసేందుకు పోలీసులు రావడంతో నడి రోడ్డుపై పడుకొని ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ నిరసన వ్యక్తం చేశారు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి. పట్టణం శ్రీకంఠపురం వద్ద టిడిపి శ్రేణులు, ఆందోళనకారులు ఆర్టీసీ బస్‌కు గాలి తీసివేశారు. షాపులు, హోటళ్లు మూయించారు. జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉన్న టైంలో ఆందోళనలకు అనుమతి లేదంటూ నిరసనకారులను అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు పోలీసులు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం స్వచ్ఛందంగా బందులో పాల్గొంది. కళ్యాణదుర్గంలో ఆర్టీసి బస్సులను ఆపేసి రోడ్డుపై బైఠాయించారు టిడిపి ఇన్ చార్జ్ ఉమామహేశ్వర నాయుడు. ఆయన్ని పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కాసేపు వాగ్వాదం జరిగింది. పరిస్థితి అదుపు చేసేందుకు ఆయన్ని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఉండవల్లిలో టీడీపీ కార్యకర్తల ఆందోళన చేపట్టారు. సీఎం దిష్టి బొమ్మ తగలబెట్టేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణపూరిత వాతావరణం నెలకొంది. నాయకులను అరెస్టు చేసి తరలిస్తుంటే... పోలీస్ వాహనానికి మహిళలు అడ్డంగా పడుకున్నారు. ఈ తోపులాటలో ఇద్దరు పోలీసులకు గాయాలు అయ్యాయి. చంద్రబాబునాయుడు అరెస్ట్ ఖండిస్తూ గుంటూరుసో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఎన్టీఆర్ బస్టాండ్ వద్ద టీడీపీ ఇంచార్జ నజీర్ బయటకు వచ్చిన బస్సులను ఆర్టీసీ డిపోలోకి పంపించారు. డిపోలోని డ్రైవర్లు మొత్తాన్ని బయటికి రావాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛందంగా ప్రయాణికులు వెళ్లిపోయారు.

## చంద్రబాబు అరెస్టును ఖండించిన టీడీపీ నేతలు

**కాకినాడ** టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు పిల్లి సత్యనారాయణమూర్తి తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ లకు తాము భయపడమని, న్యాయ పోరాటం చేసి, రెట్టించిన ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం అవుతామన్నారు. కాకినాడ రూరల్ మండలం వలసపాలక గ్రామంలోని వారి స్వగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు పిల్లి సత్యనారాయణమూర్తి, రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మితో కలసి మీడియాతో మాట్లాడారు . ఈ మీడియా సమావేశంలో మాజీ జడ్పిటిసి బుంగా సింహా ద్రి, మాజీ ఎంపిటిసి పెండెం కృష్ణ, మహిళా నాయకురాలు పలివెల గాయత్రి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు




**జగిత్యాల** హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 9,10 తేదీలలో నిర్వహించిన 33 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన 3,000 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన 20 మంది క్రీడాకారులు పాల్గొని 36 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే - డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా, కుమితే ( ఫైట్ ) సబ్ - జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారులు మున్నా, సహర్ష లు మొదటి స్థానంలో నిలవగా శృతి, లాస్య శ్రీ, సాయి చరణ్,ద్వితీయ స్థాయి లో స్నేహర్షిత, శ్రీజ, రిషిక,అక్షయ, మేధశ్రీ, అన్విత,అశ్వథామ, శ్రీచరణ్, అఖిల్,అగ్రణీత్,చైతన్య, చరణ్, అఖిలేష్, శమంత్ పలు పథకాలు సాధించినట్లు ఆయన విరించారు. పథకాలు సాధించిన విద్యార్థులను సినీహిరో సుమన్, చీఫ్ ఆర్గనైజషన్ రాజు, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.శ్రీనివాస్,చైర్మన్ వసంత్ కుమార్,సీనియర్ మాస్టర్ ఎం.లింగయ్య, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్,అనంతుల కాంతారావు, నరేష్,తదితరులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ట్రైనింగ్ కమిటీ సభ్యునిగా మామిడి రిషికేశ్ రెడ్డి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ ఆయుధాలుకు పదును పెట్టింది, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలనే సంకల్పంతో కొన్ని కమిటీలను ఏర్పాటు చేసింది దీనిలో ప్రధానమైన ట్రైనింగ్ కమిటీ కి సభ్యునిగా జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి ని నియమించింది. ఈ సందర్భంగా రిషికేశ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నా మీద నమ్మకం ఉంచి నన్ను ట్రైనింగ్ కమిటీ సభ్యునిగా నియమించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారికి ,ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ గారికి, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబుపై తప్పుడు కేసులు

**గూడూరు** రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓడిపోతుంది అన్న భయంతో మా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయడం జరిగిందని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో గూడూరు పట్టణంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్ వద్ద నల్లగుడ్డలను ప్రదర్శిస్తూ టిడిపి నాయకులు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు .

పోలీసులు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను అరెస్టు చేసి గూడూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆయనపై మరియు పలువురు టిడిపి నాయకులు పై కేసులు నమోదు చేశారు . అనంతరం సునీల్ కుమార్ ను పోలీసులు ఆయన ఇంటికి తీసుకువెళ్లి విడిచిపెట్టారు. : గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ గూడూరు పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న బహిరంగ సభలకు లక్షలాదిమంది ప్రజలు వస్తున్నారని అదేవిధంగా లోకేష్ బాబు పాదయాత్రకు విశేష స్పందన వస్తుండడంతో వైసిపి లో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీకి లభిస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక వైసీపీ పెద్దలు కుట్ర చేసి చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం జరిగిందని ఆరోపించారు . వైసీపీ చేస్తున్న కుట్రలు కారణంగా ప్రజల్లో టిడిపి పట్ల మరింత సానుభూతి పెరుగుతుందని పేర్కొన్నారు . వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా టిడిపి నాయకులు కార్యకర్తలలో ఆత్మస్థైర్యం తగ్గదని తెలిపారు . రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేయడం వైసిపి అరాచక పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చెంచురామయ్య , రాష్ట్ర మహిళా కార్యదర్శి లీలారాణి , పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు , మాజీ కౌన్సిలర్ వాటంబేటీ శివకుమార్, నియోజకవర్గ ూఅ సెల్ అధ్యక్షలు ఏసుపాక పెంచలయ్య, పట్టణ ఃఅ అధ్యక్షులు రావుల శివ ప్రసాద్ గౌడ్,పట్టణ ూఅ సెల్ అధ్యక్షుడు పల్లి కోటేశ్వరరావు, మహిళలు గుండాల లీలావతి,గుండాల భారతి, రేవతి,యువత వేముల సునీల్,గుండాల సందీప్, అరవ పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సెల్ టవర్ పై ఆత్మహత్యాయత్నం

**కర్నూలు** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టుపై రెండో రోజూ నిరసనాగ్రహం పెల్లుబికింది. ఆయన అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులు వివిధ రూపాల్లో ఆందోళనలు, దీక్షలు చేపట్టారు. నలుపు వస్త్రాలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలు జిల్లాల్లో టిడిపి ఎమ్మెల్యేలను, మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలను, టిడిపి నేతలను పోలీసులు గృహనిర్బంధంలోనే ఉంచారు.

టిడిపి నాయకుల దీక్షలను భగం చేశారు. ర్యాలీలను అడ్డుకున్నారు. పలువురిని అరెస్టు చేశారు. కర్నూలు జిల్లాలో టిడిపి అభిమాని మంజునాథ్ రెడ్డి సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించారు. పోలీసులు ఆయనను వారించి కిందకు దించారు. ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెంలో ఎన్‌టిఆర్ సేవా సమితి అధ్యక్షుడు చావా సతీష్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి సర్దుమణిగింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ తదితరులు శిరోమండనం చేయించుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్రకాశం, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమగోదావరి తదితర జిల్లాల్లో పోలీసులు టిడిపి నాయకుల దీక్షలను భగం చేసి పలువురిని అరెస్టు చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీకి 149 నోటీసు జారీ చేశారు. జిల్లా తూళ్లూరు మండలం రాజధాని గ్రామాల్లో రైతులు, మహిళలు సామూహిక దీక్ష చేపట్టారు. మందడంలో రోడ్డుపై నిల్చుని నిరసన తెలిపారు. నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలను వారి ఇళ్ల వద్ద పోలీసులు నోటీసులు అందజేసి గృహ నిర్బంధం చేశారు. గుంటూరులో ఎంపి గల్లా జయదేవ్,దీక్ష చేపట్టారు.

# తెలంగాణ ఉద్యమకారులు.బీజేపీ పార్టీ లో చేరండి

**మీ కండగా బిజెపి పార్టీ ఉంటుంది**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



మంథని( ప్రశ్న న్యూస్ ) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం లోని బీజేపీ పార్టీ ఆఫీస్ లో తెలంగాణ ఉద్యమకారుడు ముడతనపల్లి ప్రభాకర్, తాటి కొండా లింగయ్య మంథని మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు బోసేలి మౌనిక గార్ల ఆధ్వర్యంలో మల్హర్ రావ్ మండలం తాడిచెర్ల, నాచారం , మంథని మండలం గోపాల్ పూర్ కు చెందిన పలువురు మహిళలు, యువత సుమారు 150 మంది బీజేపీ పార్టీ లో చేరారు వీరికి సునీల్ రెడ్డి కండువాలు వేసిపార్టీలో ఆహ్వానించారు ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను, పేద పడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై పార్టీలో చేరి సునీల్ రెడ్డి తో కలిసి పనిచేయాలని బిజెపి పార్టీలో చేరుతున్నట్టు వారు వెల్లడించారు అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు బిజెపి పార్టీ పెద్దపీట వేస్తుందని , ఉద్యమకారులంతా టిఆర్ఎస్, కాంగ్రెస్ ని వదిలి బిజెపి పార్టీలో చేరాలన్నారు, ఏ ఒక్క ఉద్యమకారుని కుటుంబానికి ఒక పదవిని ఇవ్వలేదు, 1200 మంది విద్యార్థులు, అమరులైతే వారి కుటుంబాన్ని ఎప్పుడు ఆదుకున్నాడు, తెలంగాణ ద్రోహులకు నేడు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టాడని, ఈ మంతని నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ఒక నియంతలాగా అణిచివేసిన శ్రీధర్ బాబు ఏనాడు తెలంగాణ ఉద్యమంలో పోరాడని పుట్ట మధుకర్ నేడు పదవులు అనుభవిస్తున్నారు, తెలంగాణ రాష్ట్రం కొరకు అమెరికాలో ఉన్నత ఉద్యోగాన్ని, స్వరాష్ట్రం కొరకు నా జీవితాన్ని త్యాగం చేస్తే రెండుసార్లు మోసం చేసి ఉద్యమ ద్రోహులను కెసిఆర్ పక్కన పెట్టుకున్నాడు , ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులు బిజెపి పార్టీలో చేరండి, 40 సంవత్సరాలు పాలించిన శ్రీధర్ బాబు అతని అనుచరులు ఇందిరమ్మ ఇండ్ల వందలకోట్ల అవినీతి చేసిన ఎందుకు శ్రీధర్ బాబును ఎందుకు ప్రశ్నించడం లేదు, రేకాడితే గాని డొక్కాడని బ్రతుకులు ఉన్న నిరుపేదల రావలసిన డబ్బులను దోచుకున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయండి , కాంగ్రెస్ పార్టీకి మంతిని నియోజకవర్గంలో ఓట్లాడికే నైతిక విలువ లేదు, బిజెపి పార్టీలో చేరేవారిని బెదిరింపులకు గురి చేస్తున్నారు, ఇటువంటి పిరికిపంద చర్యలకు భయపడేది లేదు ఆరు నెలల్లో ఈ ప్రభుత్వాలు ఉండవు, ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారని, అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, రామగిరి మండల ఇంచార్జ్ ఎడ్ల సదాశివ్, మండల ఉప అధ్యక్షులు రేపాక శంకర్, ఎస్ సి మోర్చా మండలం అధ్యక్షులు బూడిద రాజు, సీనియర్ నాయకులు కోరబోయిన మల్లిక్, బోసెల్లి శంకర్, అలవేణి సమ్మయ్య, కురుమ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న..!!

**మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతంలో నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విగ్ర ప్రతిష్టాపన పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయ దాత అయినటువంటి సురోత్తం రెడ్డి దంపతులను శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించిన సునీత లక్ష్మారెడ్డి సురోత్తం రెడ్డి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు శ్రీ ఆంజనేయ కృపతో జీవించాలని వారు మనసారా కోరుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ , మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి , కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ , వైస్ ఎంపీపీ మల్లారెడ్డి , మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, కొల్చారం మండలం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు కాశీనాథ్, ఆయా గ్రామా గడ్డమీద నాగరాణి నర్సింలు, ఇందిరా ప్రియదర్శిని సందీప్, చలం ఝాన్సీ యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లను పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) సారంగపూర్ మండలం లో ఆశ వర్కర్ల ను అక్రమంగా అరెస్ట్ చేసి సారంగపూర్ పోలీసు స్టేషన్లో వుంచినందుకు సారంగపూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఆశా వర్కర్ల ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి సారంగాపూర్ మండలం లో ఆశా వర్కర్ల ను అక్రమంగా అరెస్ట్ చేసినందుకు సారంగపూర్ మండల అధ్యక్షుడు ఎండబట్ల వరుణ్ తో కలిసి సారంగపూర్ పోలీస్ స్టేషన్లో అరెస్ట్ అయిన ఆశా వర్కర్ల ను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా భోగ.శ్రావణి మాట్లాడుతూ,కోట్లాడి సాధించుకున్న తెలంగాణ లో కనీసం గొంతు ఎత్తి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ లేకుండా పోయినది.మహిళలకు పెద్ద పీట వేస్తున్నం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం, మహిళలకు కనీస గౌరవం ఇవ్వకుండా ఆడబిడ్డలను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో కూర్చోపెట్టడం ఎంత వరకు సబబు,ఎండనక వానఅనక కరోనా కష్టకాలంలో గ్రామంలో ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజల ఆరోగ్యాంని పరిరక్షించడానికి శ్రమ పద్దూనటువంటి ఆశా వర్కర్లు కు కనీస వేతనం, కనీస ఉద్యోగ భద్రతా కల్పించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం సిగ్గు చేటు,టీ.బీ, లెప్రోసి, కంటి వేలుగు, ఇలా వివిధ సర్వేల కు సంబంధించిన బిల్లులు ఇప్పటి చెల్లించకపోవడం దారుణం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కరోనా సేఫ్టీ అలోవెన్సు ని ఇప్పటికి చెల్లించకపోవడం ఆశా వర్కర్ల పైన రాష్ట్ర ప్రభుత్వం కి ఉన్న చిన్న చూపుకి నిర్లక్ష్యం కు అద్దం పడుతుంది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో మరియు జగిత్యాల నియోజకవర్గంలో రజాకార్ల పాలన ఇప్పటికి కొనసాగుతుంది. అనడానికి నిదర్శనం ఆశా వర్కర్లును ఆడవారు అని కూడా చూడకుండా అరెస్ట్ చేయండం.ప్రజలు అన్ని గమనిస్తున్నారు రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధం తో ఈ రాజకార్ పాలనకు స్వస్తి పలుకుతారు.ఈ కార్యక్రమంలో సారంగపూర్ మండల అధ్యక్షుడు ఎండబట్ల. వరుణ్, బీజేవైయం అధ్యక్షుల, మొదలగు వారు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి




రాయికల్( ప్రశ్న న్యూస్) అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెల జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు.పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చెరుకు పార్వతమ్మ, రోజా, లావణ్య,రమాదేవి, పద్మ, రాధ,రమ, రాజేశ్వరి ఉమాదేవి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం



రాయికల్( ప్రశ్న న్యూస్)రాయికల్ పట్టణం లోనీ 11వ వార్డులో సీసీ రోడ్డు పనులు. మహేశ్వర్ థియేటర్ రోడ్డు నుండి బైపాస్ వెళ్లే దారిలో ప్రారంభించారు.గతంలో చాలా రోజుల నుండి గుంతలుగా ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ రోడ్డు నిర్మాణం తోప్రజలకు రవాణా ఇబ్బందులు ఉండవు అని అందుకే నాలుగు లక్షల రూపాయలతో నిర్మాణ పనులు ప్రారంభించామనికౌన్సిలర్ మ్యకల అనురాధ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నాయకులు మ్యాకలరమేష్, కౌన్సిలర్ కాంతారావు నాయకులు రమేష్, ఆంజనేయులు, రవీందర్, రాజేందర్, బుచ్చమ్మ ,శ్రీనివాస్, వార్డు మహిళలు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**




జగిత్యాల (ప్రశ్న న్యూస్) చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలో ఎంపికైన నాలుగవ ఐదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం, జగిత్యాల ప్రజావాణి హాలులో జిల్లా కలెక్టర్ అశ్మీర్ భాష సన్మానించారు. మంత్రం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

# ధర్పల్లి సిఐ ఆధ్వర్యంలో గణపతి శాంతి కమిటీ



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గణపతి శాంతి కమిటీ మీటింగ్ పద్మశాలి సంఘంలో సిఐ సైదా ఆధ్వర్యంలో జరిగింది. వినాయక చవితి వస్తున్న సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి గణపతి మండపానికి చెందిన అధ్యక్షుడు కార్యదర్శులతో సభను ఏర్పాటు చేసినారు ముందుగా ధర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మీరు గణపతి పెట్టి అక్కడి నుంచి ఎవరు లేకుండా వదిలేసి పోవడం గాని జరిగితే కొన్ని అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంది కాబట్టి కనీసం ఇద్దరైనా మండపం దగ్గర 24 గంటలు మీ కనుసనల్లో జరిగేటట్టు చూసుకుంటే చాలా బాగుంటుంది అని అన్నారు. సిఐ సైదా మాట్లాడుతూ గణపతి విగ్రహాలు ప్రతిష్ఠించిన దగ్గర నుంచి నిమజ్జనం వరకు ప్రతి మండపం దగ్గర ఉండాలి మీరు పెట్టిన దీపాల దగ్గర నుంచి లైట్ల వరకు కరెంటు సంబంధించిన వైర్లు ఏమైనా తెగిపోయి ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా వినాయక చవితిని జరుపుకోవాలని కోరుకుంటున్నాం చీమ చిట్టుకుమన్న పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని వినాయక మండపాల్లో డీజేలు పెట్టుకోవడం అలవాటయింది ఒక్కొక్కరురాత్రి 12 గంటల నుంచి రెండు గంటల వరకు కూడా పెడుతున్నారు అది కరెక్ట్ కాదు మీ గణపతి మండపం పెట్టిన చుట్టుపక్కల వారికి ఆబ్జెక్షన్ లేకుండా పెట్టుకోండి ఎవరైన మాకు కంప్లైంట్ ఇస్తే డీజే ను సీజ్ చేస్తామని అన్నారు మనం చేసేది పండుగ పండుగ లాగానే జరుపుకోవాలని ముందు గానే తెలుపుతున్నాం లేదు మేము సౌండ్ ఇంతే పెడతాం అంటే మొత్తం సౌండ్ సిస్టం సీజ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి సైదా, ఎస్సై వంశీకృష్ణ రెడ్డి వీడిడిసి చైర్మన్ అర్గుల రాజేశ్వర్ , వినాయక మండపాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన జగిత్యాల విద్యార్థులు

**36 పథకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు**




జగిత్యాల (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 9,10 తేదీలలో నిర్వహించిన 33 వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన 3000 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన 20 మంది క్రీడాకారులు పాల్గొని 36 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే – డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు కటా మరియు కుమితే ( ఫైట్ ) సబ్ – జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న జగిత్యాల క్రీడాకారులు మున్నా, సహర్ష లు మొదటి స్థానంలో నిలవగా శృతి, లాస్య శ్రీ, సాయి చరణ్,ద్వితీయ స్థాయి లో స్నేహర్షిత, శ్రీజ, రిషిక,అక్షయ, మేధశ్రీ, అన్విత,అశ్వథామ, శ్రీచరణ్, అఖిల్,అగ్రణీత్,చైతన్య, చరణ్, అఖిలేష్, శమంత్ పలు పథకాలు సాధించినట్టు వివరించారు. పథకాలు సాధించిన విద్యార్థులను సినీహీరో సుమన్, చీఫ్ ఆర్గనైజషన్ రాజు, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.శ్రీనివాస్, చైర్మన్ వసంత్ కుమార్,సీనియర్ మాస్టర్ ఎం. లింగయ్య, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్, అనంతుల కాంతారావు, నరేష్,తదితరులు అభినందించారు.

# సనాతన ధర్మంపై దాడి చేస్తే బొందపెడతాం

**: ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్)ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని డీఎంకే నేత, ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మను చిలకనగర్ చౌరస్తా లో దహనం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూనాడు మొగలులు, ఆంగ్లేయులతోపాటు నేడు కాంగ్రెస్, డీఎంకే,బీఆర్ఎస్ నేతలు నోరు మెదపకపోవటం హిందూసంస్కృతిపై దాడే. సనాతన ధర్మంపై నాడు అక్బర్ నుంచి ఔరంగజేబు, ఆంగ్లేయులు సహా నేడు కుహానా లౌకికవాదులు దాడి చేస్తూనే ఉన్నారని తెలియ చేశారు.నాటి ముఖ్యమంత్రి ఉదయనిది స్టాలిన్ కరుణానిధి సైతం రాముడిని ఇంజినీరాఅంటూ విమర్శలు చేశారు. నేడు మన్మడు ఉదయనిధి స్టాలిన్ సైతం సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేయటం డీఎంకే పార్టీకే చెల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ లు హిందూధర్మంపై ఎలా దాడి చేయాలో కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రధాని నరేంద్రమోడీ పాలనలో టెర్రరిస్టులు తగ్గి డీఎంకే నేతల రూపంలో హిందూసంస్కృతిని దెబ్బతీస్తున్నారని గుర్తుచేశారు. అందువల్ల డీఎంకే పార్టీపై వెంటనే నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మంపై అక్బర్ నుంచి ఔరంగజేబు, ఆంగ్లేయులు, రజాకార్లు, నేడు బీఆర్ఎస్ పార్టీ నేతల వరకు దాడి చేస్తూనే ఉన్నారని ప్రభాకర్ అన్నారు.అలాగే ఇప్పుడు ఇండియా కూటమి నేతలు కూడా హిందూవులను అణిచివేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. భూమి పుట్టినప్పుడు సనాతనధర్మం పుట్టింది మనుషులు ఉన్నంత వరకు ఉంటుందన్నారు.హిందూధర్మం జోలికొస్తే ప్రతీ ఒక్కరం శివాజీ వారసులమై కుహన లౌకికవాదులను బొందపెడతామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హబ్సి గూడ డివిజన్ కార్పొరేటర్ బిజెపి జిహెచ్ఎంసి ఫ్లోర్ సెక్రటరీ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మా రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సతీష్,జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం, జిల్లా అధికార ప్రతినిధులు గోపాల్ గౌడ్ , రామ్ ప్రదీప్ ,నియోజకవర్గం బీజేపీ డివిజన్ అధ్యక్షులు మహిళా మోర్చ నాయకులు బీజేవైఎం సహా అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొరకు పార్టీ మారిన నేతలు



నిజామాబాద్(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్లో 52 మందికి పైగా పెద్ద ఎత్తున చేరికలు.సుద్ధపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నుండి బీఆర్ఎస్లో చేరికలురాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు అని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.డిచ్ పల్లి మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నుండి బీఆర్ఎస్లో పార్టీలో చేరిన 52 మందికి పైగా బిజెపి నాయకులు.

వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ బాజిరెడ్డి గోవర్ధన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు, బీఆర్ఎస్ లో చేరిన వారిలో సుద్ధపల్లి గ్రామనికి చెందిన ప్రభాకర్ రెడ్డి, ఆర్ గంగాధర్, జి గంగ సాయిలు, ఎల్ రమణ చారి, రవీందర్, రాములు, నందు, సాకలి దాసు, బాబురావు, సురేందర్, లింగయ్య, సంజు, రాము,చింతల భూమేష్, అశోక్, మహేందర్, సతీష్, నరేందర్, తదితరులు యువకులు పెద్ద ఎత్తున పార్టీలోకి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి దాసరి ఇంద్రా లక్ష్మీ నరసయ్య , స్థానిక మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ రెడ్డి , సుద్ధపల్లి విడిసి సభ్యులు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి

**- కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలి ఈఎస్ఐ,పిఎఫ్ లతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి**





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ టీచర్, హెల్పర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు, ఎఐటియుసి,ల ఆధ్వర్యంలో తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల కార్యాలయం ఆవరణంలో అంగన్వాడీలు బైటాయించి ఆందోళన చేపట్టారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.ఈ మేరకు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలుగా పనిచేస్తున్న వారిలో బడుగు,బలహీన వర్గాలకు చెందినవారే ఎక్కువమంది ఉన్నారని, ఏళ్ల తరబడి ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారని అయినా వీరికి కనీస వేతనం ,పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కల్పించలేదని అన్నారు.

స్వయంగా ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్స్ గా మార్చారని, కానీ టీచర్లతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు మాత్రం ప్రభుత్వం ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని గుర్తు చేశారు.

ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏ, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినట్లే తమను కూడా పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కొంగరి కృష్ణ,సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ, ఏఐటీయూసీ కార్యదర్శి చందు యాదవ్, నాగరాణి, సుజాత, జ్యోతి ,స్రవంతి, సంధ్యా, ఫర్జానా, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలకు కావాల్సింది తాయిలాలు కాదు రాజ్యాధికారం

**- బీసీల ఐక్యవేదిక**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) బీసీ కులాలకు కావాల్సింది తాయిలాలు కాదు రాజ్యాధికారమని బిసి సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీసీల ఐక్యవేదిక సమావేశం కొండాపూర్ లోని ఒంగురు శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో నిర్వహించారు.భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీల ఐక్యత, బీసీ భవిష్య ప్రణాళికపై హాజరైన బీసీలు నాయకులు సమావేశంలో బిసిల అభివృద్ధి, సంక్షేమ ఫలాలు,రాజ్యాధికార సాధించే దిశగా వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బీసీలు ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందని, అందుకు 15 మంది ముఖ్య కార్యకర్తలతో ఒక కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.. ప్రణాళిక బద్ధంగా అధికారమే అంతిమ లక్ష్యంమని తెలిపారు.54 శాత%శీ% ఉన్న బీసీల కొరకు ఐక్యవేదిక బలోపేతం చేసి ముందుకు పోదామని స్పష్టం చేశారు. మన బీసీలు పార్టీలో ఉన్నా బీసీ సమాజానికి సేవ చేయాలని,కమిటీ సభ్యులు వచ్చే సమావేశంలో అందరూ బీసీలను ఏకం చేసి మన సంఘంలో చర్చిస్తూ ముందుకు తీసుకొని రావాలని పిలుపునిచ్చారు ఎన్నికల కంటే ముందు భారీ ఎత్తున పదివేల బీసీ జన%శీ%తో సమావేశం ఏర్పాటు చేద్దామని విద్యా,వైద్యం విషయంలో మన బీసీలకు తోడ్పాటు అందించి మనమందరం ఆదర్శంగా ఉందామని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. పోలీస్ స్టేషన్ లలో కానీ ప్రభుత్వ కార్యాలయాల్లో బీసీలకు సహాయం చేద్దామని కోరారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్,నర్సింలు ముదిరాజ్,శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేష్, మల్లేష్ యాదవ్,మియాపూర్ నరసింహ ముదిరాజ్,కుమార్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు సరోజినమ్మ కార్యదర్శి వెంకటమ్మ, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, గౌస్,వెంకట్, అరవింద్,కెవిఆర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

**- ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు**
**- పైసా ఖర్చు లేకుండా అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇండ్ల కేటాయింపు**
**- ప్రతి నెల దశల వారిగా ఇండ్ల కేటాయింపు**
**- అబ్బురపరిచే ఆత్మ గౌరవ సౌధం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు**
**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో బాగంగా మొదటి విడత డ్రా లో చందానగర్ డివిజన్ పరిధిలోని పోగుల ఆగయ్య నగర్ కి చెందిన లీలా కి డ్రాలో డబుల్ బెడ్ రూమ్ వరించింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నివాసంలో ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలవతో సత్కరించి, అభినదించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా లబ్దిదారురాలు లీలా మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని,మా లాంటి పేదలకు దైవం తో సమానమని,ఇల్లు లేని నా లాంటి నిరుపేదరాలికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత కేసీఆర్ అని, వారికి మేము జీవతాంతం ఋణాపడి ఉంటామన్నారు. ఈ రోజు చాలా సంతోషమైన రోజని,కేసీఆర్,మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే గాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి,హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ విప్,గాంధీ మాట్లాడుతూ మొదటి దశలో 11,700 వేల ఇండ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించామని,ఈనెల 21న రెండవ దశలో దాదాపు మరో 13,300 ఇండ్లను మరోసారి అందించనున్నమని చెప్పారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన లబ్దిదారులకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు.ఈ నెల 15 న రెండవ దశ ఇండ్ల కేటాయింపు డ్రా ను నిర్వహించి 21న ఇండ్లను కేటాయిస్తామన్నారు. నిష్పక్షపాతంగా,పారదర్శకంగా, పార్టీలకతీతంగా కేటాయింపు ఉంటాయని,ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని,డబుల్ బెడ్ రూం లు,గృహ లక్ష్మీ,చేతి వృత్తులకు,మైనారిటీ లకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.పేదలు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్ల కేటాయింపులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి,ప్రసాద్,జనార్ధన్, బాబు మోహన్ మల్లేష్,శ్రావణి రెడ్డి,నవాజ్,కుమార్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఓజిలి మండల స్థాయి క్రీడా పోటీలు

**- మండల విద్యాశాఖ అధికారి శైలజా**

**- ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుని విద్యార్థులు పాల్గొనవచ్చు.**



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఎస్జీఎఫ్ మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపికలు బుధవారం నుంచి శుక్రవారం దాకా మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారిని శైలజా ఒక ప్రక టనలో సోమవారం తెలిపారు. ఈ ఎంపిక పోటీలు ఓజిలి ఏకలవ్య గురుకుల పాఠశాల జరిగే పోటీల్లో ఎంపిక జరుగనున్నట్లు ఎంఈఓ శైలజ, ఎంఈఓ 2చంద్రయ్యపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శైలజ మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, బాల్ బాడ్మింటన్, వాలీబాల్, షటిల్ బాల్ బాడ్మింటన్, టెన్నీ కాయిట్, యోగా, అ?థ్లెటిక్స్ వంటి తొమ్మిది క్రీడా అంశాల్లో అండర్-14, 17 బాల బాలికలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ శైలజా తెలి పారు. ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొన వచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో ఓజిలి మండలానికి సంబంధించిన పి ఈ టీలు, పీడీలు ఖచ్చితంగా ఈ మూడు రోజులు బుధవారం నుంచి శుక్రవారం దాకా పాల్గొనవలసినదిగా ఎస్ జిఎఫ్ సమన్వయకర్త హరిబాబు తెలిపారు.

# చంద్రబాబు అరెస్టుతో వైసిపి పతనం ప్రారంభం

**- రెండో రోజు తెదేపా నేతలు గృహ నిర్బంధం వైసీపీ పాలనంతా దుర్మార్గ చర్యలే**
**- బాబు అరెస్టుపై ఓజిలి మండలం టిడిపి శ్రేణులు ఆగ్రహం**
**- ఓజిలి టీడీపీ నేతలను గృహనిర్బంధం చేసిన ఓజిలి పోలీసులు**

ఓజిలి ( ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడి అరెస్టు దారుణమని, ఇది వైసీపీ పాలనలో పైశాచిక ఆనందానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద నాయుడు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ అల్లాభక్ష, యువ నాయకులు కోటి, ధ్వజమెత్తారు.టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై ఓజిలి మండలం వ్యాప్తంగా టీడీపీ నాయకులను ఓజిలి పోలీసులు గృహనిర్బంధం చేశారు .ఓజిలి మండలం లోని టీడీపీ నేతలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల రామ్మోహన్ రావు నివాసంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు,సెల్ మండల అధ్యక్షులు షేక్ అల్లాభక్ష, యువ నాయకులు కోటి, టిడిపి నాయకులను ఓజిలి ఎస్ ఐ డి ఆదిలక్ష్మి, వారి సిబ్బందితో కలిసి నేతలను గృహనిర్బంధం చేశారు. మండలంలో ఎలాంటి అవాంఛన్లు జరగకుండా గృహ నిర్బంధం చేశారు.ఈ సందర్భంగా -మండల అధ్యక్షులు జి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే అరుదైన గుర్తింపు పొందిన వ్యక్తి చంద్రబాబు అని మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు అన్నారు. ప్రజలు, రాష్ట్రం, దేశం తప్ప వేరేమీ ఆలోచించని వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు.ఆయన ఎప్పుడూ ఉద్యోగాలు, పరిశ్రమలు, అభివృద్ధి గురించే ఆలోచిస్తారు అని. చంద్రబాబు అంటేనే ఓ బ్రాండ్ అని బిల్‌గేట్స్, క్లింటన్, ఫార్చ్యూన్ 500 సీఈవోలూ చెబుతారు. అలాంటి వ్యక్తిపై దొంగకేసు పెట్టి సైకో జగన్ ప్రభుత్వం జైలుకు పంపింది" అని దుయ్యబట్టారు.జగన్‌కు ఒళ్లంతా విషమేపాముకు తలలోనే విషం ఉంటుంది.కానీ, జగన్‌కు ఒళ్లంతా విషమే. చంద్రబాబుకు అవినీతి మరక అంటించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుతో ప్రజల్లో ఎప్పుడూ లేనంత స్పందన వచ్చింది. తెదేపా బంద్‌కు ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు తెలిపారు అని అన్నారు. చంద్రబాబు జోలికి రావడం సైకో జగన్ చేసిన అతిపెద్ద తప్పు. జగన్ రాజకీయంగా, వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించబోతున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమని ఆయన అన్నారు. - మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రం లో నాలుగేళ్లకు పైగా ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టారన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడిని అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా ఎలాంటి పనులు చేసినా వీరికి ఇష్టంలేదన్నారు. అందుకే ఈ పాలకులకు ప్రజలే బుద్ధి చెప్పే సమయం వస్తుందన్నారు.చంద్రబాబు అరె స్టు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడునుఅరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇది పూర్తిగా అప్రజాస్వామికమని పేర్కొన్నారు. దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడుమాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడి, తప్పించుకుని తిరుగుతున్న దొంగలను విడిచిపెట్టి నిజాయితీగా ఆంధ్రప్రదేశ్ కోసం పాటుపడ్డ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేయడం అ ప్రజాస్వామ్యం కాదా అని ఆయన జగన్ సర్కార్ పై ఫైర్ అయ్యారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్లో అసలు ప్రాథమిక హక్కులు అమలు అవుతున్నాయా? అనిఆయన ప్రశ్నించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు తూట్లు పొడిచి, కుట్ర, కుతంత్రాలకు, ప్రతీకార రాజకీయాలకు ఆజ్యం పోస్తూ రాష్ట్రంలో అలజడిని సృష్టిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తీరును యావత్ ప్రపంచం తప్పుపడుతోందని ఆయన అన్నారు. తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందన్నారు. ఇది ఎంత మాత్రం మంచి పద్దతి కాదన్నారు .తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టులు వైసీపీ పతనం ఆరంభమైందని ఆయన తెలిపారు. కంకణాల రామ్మోహన్ రావు ఆయన నివాసంలో ఉదయాన్నే పోలీసులు ఆయన ఇంటిని చుట్టుముట్టి బయటకు వెళ్ళనివ్వకుండా చేయడం దుర్మార్గమన్నారు.14 సంవత్సరాలు సీఎంగా పనిచేసి ఎలాంటి మచ్చలేని పాలకుడిగా పేరు తెచ్చు కుంటే జైలుపక్షి అయిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆయనకు మచ్చ తెచ్చేందుకు కుట్రపూరితంగా అక్రమ అరెస్టులు చేయించటం దుర్మార్గమ న్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ పర్యటనలకు లభిస్తున్న జనాదరణ చూసి భయపడి కుట్రతో చేయించిన అరెస్టు ప్రజలు గమనిస్తున్నారన్నారు.సైకోను ప్రజలు ఇంటికి పంపించే రోజులు త్వరలోనే ఉన్నాయని ఆయన అన్నారు. చంద్రబాబును జైల్లో పెడితే జగన్ కు పైశాచికానందం అని, సైకోను ప్రజలు ఇంటికి పంపించే రోజులు త్వరలోనే ఉన్నాయని ఆయన ధ్వజమెత్తారు. సైకో 16 నెలలు జైల్లో ఉన్నారు. చంద్రబాబునూ రెండు, మూడు రోజులు జైల్లో ఉంచాలని వ్యవస్థల్ని మేనేజ్ చేసి తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన ఎంత ఘోరంగా ఉందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. రానున్న రోజుల్లో సైకో జగన్ కు ప్రజల గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ధ్వజమెత్తారు.



**- మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ అల్లాభక్ష మాట్లాడుతూ**

చంద్రబాబు అరెస్టుతో సిఎం జగన్ మోహన్ రెడ్డి పతనం ఆరంమైందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో నడుస్తున్నది అంబేద్కర్ రాజ్యాంగం కాదని జగన్ రెడ్డి రాజ్యాంగం అన్నారు. జగన్ పైశాచిక ఆనందం కోసం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా చంద్రబాబు మచ్చలేని రాజకీయ జీవితం గడిపారన్నారు. రాబోయే రోజుల్లో జగన్ సైకో పాలనను అంతం చేసి ఆయనకు గుణపాఠం చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామికం అన్నారు.

- జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఖలీల్ మాట్లాడుతూ మా నాయకుడిని ఎందుకు అరెస్ట్ చేస్తారు అని ప్రశ్నించారు.ఆంధ్ర ప్రదేశ్ అభ్యున్నతికి పాటుపడిన ముఖ్య నేతలలో చంద్రబాబు ఒకరు అని అన్నారు .ప్రతీకార రాజకీయాలకు శ్రీకారం చుట్టారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎంతో మంది అవినీతికి పాల్పడుతున్నారు ముఖ్యంగా ఇసుక, మట్టి, గ్రావెల్ దందా చేసే వాళ్లని శాండల్ వుడ్ స్మగ్లింగ్ చేసే వారిని వదిలిపెట్టి ఏ తప్పు చేయని తెలుగుదేశం నాయకులని కార్యకర్తలని అరెస్ట్ చేస్తారా అని అన్నారు.ప్రజల ఆశీస్సులతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని వినీల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వినాయక చవితి ఉత్సవాలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

**కొత్తగూడెం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు : కేవీ రంగాకిరణ్**



కొత్తగూడెం ( ) వినాయక చవితి పండుగ సందర్భంగా ఈనెల 18 నుండి జరిగే నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కొత్తగూడెం గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ అన్నారు. కొత్తగూడెం వివేకానంద విద్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ పోలీసు, విద్యుత్ పర్మిషన్లను తీసుకొని మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా వారికి ఏ విధమైన ఇబ్బందులు ఉన్న కమిటీ దృష్టికి తీసుకురావాలని, కమిటీ వారు మండపాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈనెల 20 నుండి వివేకానంద విద్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచితంగా హోమ ద్రవ్యాలను కమిటీ ఆధ్వర్యంలో అందచేస్తామని తెలిపారు. వారి మండపం వివరాలను తెలియచేసి హోమ ద్రవ్యాలను తీసుకెళ్లవచ్చున్నారు. ఈ అవకాశాన్ని కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి, సుజాత నగర్ మండలంలోని మండపాల నిర్వాహకులు ఉపయోగించుకోవాలని కోరారు. మండపాల నిర్వాహలకు ఇబ్బందులు ఏదైనా ఇబ్బందులు తలెత్తితే 9866236937 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సెప్టెంబర్17 హీట్

హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, ఇతర ముఖ్యులు జాతీయ జెండా ఎగురవేయనున్నారు. మరోవైపు, ఈనెల 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరుగనుంది.కమలం పార్టీ నేతలు కూడా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టిన సభను వీలైన మేరకు భారీగా నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి సీఎం కేసీఆర్కు ఆహ్వానం పంపినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న వేడుకకు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు. ఇక, సెప్టెంబర్17ను తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవం పేరుతో వేడుకలు నిర్వహించేందుకు కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తోంది. అదే రోజు తుక్కుగూడలో తలపెట్టిన భారీ సభను సుమారు పది లక్షల మందితో నిర్వహిస్తామని ఇప్పటికే ప్రకటించింది. ఇదే సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజలకు సోనియాగాంధీ కాంగ్రెస్పార్టీ తరఫున ఐదు గ్యారంటీలను ప్రకటించనున్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మూడు పార్టీల సభలకు హైదరాబాద్ వేదిక కానుంది.సీపీఎం ఈనెల పదో తేదీ నుంచి 17 వరకు వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తోంది. సీపీఐ కూడా ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తోంది. 17న హైదరాబాద్లో భారీ బహిరంగ సభ జరుపనుంది. మజ్లిస్ పార్టీ కీలక కూడా కీలక నిర్ణయం తీసుకుంది. భారత యూనియన్‌లో హైదరాబాద్ విలీనం అయిన సెప్టెంబరు 17వ తేదీని జాతీయ సమైక్యత దినంగా జరపాలని నిశ్చయించింది. ఆ రోజు హైదరాబాద్‌లో బైక్ ర్యాలీతో పాటు బహిరంగ సభ నిర్వహించేందుకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేస్తోంది.తెలంగాణలో అసెంబ్లీకి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సెప్టెంబర్ 17 అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీ సమావేశాలు, సభలతో టెన్షన్ నెలకొంది. ఒకే రోజు మూడు ప్రధాన పార్టీల సభలు ఉండటంతో పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు.

# చంద్రబాబు అరెస్టుకు భయపడం

రాజమండ్రి (ప్రశ్న న్యూస్) ఏపీలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబును అరెస్టు చేసి రిమాండ్ కు పంపడంపై ఆయన తనయుడు లోకేష్ రాజమండ్రిలో స్పందించారు. చాలా సంక్షోభాలు చూశానని, ఇది కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమేనన్నారు. చంద్రబాబు అరెస్టు వెనుక కేంద్రం ఉందో లేదో తెలియదన్నారు. తనకు చాలా మంది అండగా ఉన్నారని,తాను ఒంటరిని కాదన్నారు. యువగళం తాత్కాలికంగా ఆపానని, మా నాయకుడిపై దాడి జరుగుతోందని ఆపామని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రం, దేశం గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబని, నిత్యం ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి అని లోకేష్ తెలిపారు. బిల్ గేట్స్ ను అడిగినా, బిల్ క్లింటన్ ను అడిగినా చంద్రబాబు ఓ బ్రాండ్ అని చెబుతారన్నారు. అలాంటి వ్యక్తిపై తప్పుడు ఆరోపణ చేసి జైలుకు పంపిన వ్యక్తి సైకో జగన్ అన్నారు. అందుకే ఎప్పుడూ లేని విధంగా ప్రజల్లో స్పందన వచ్చిందన్నారు. టీడీపీ బంద్ కు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహకరించారన్నారు. బంద్ ను జయప్రదం చేసిన టీడీపీ,జనసేన, అన్న పవన్ కళ్యాణ్, సీపీఐ నారాయణ, రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు.సైకో జగన్ చేసిన అతిపెద్ద తప్పు చంద్రబాబు జోలికి రావడం అని లోకేష్ అన్నారు. వ్యక్తిగతంగా, రాజకీయంగా చాలా మూల్యం చెల్లించబోతున్నాడన్నారు. జగన్ కు అధికారం అంటే తెలియదని, అధికారం అంటే సంక్షేమం, ఉద్యోగాల కల్పన, కానీ జగన్ అధికారం అంటే కక్షసాధింపు, దొంగ కేసులు అన్నారు. పాముకు తలలోనే విషం, జగన్ కు ఒళ్లంతా విషమన్నారు. మమతా బెనర్జీ వంటి వారు ఈ అరెస్టును ఖండించారన్నారు. పింక్ డైమండ్, బాబాయ్ హత్య కేసు, కోడి కత్తి కేసులో ఎంత అబద్ధముందో ఈ కేసులోనూ అంతే అబద్ధముందన్నారు. స్కిల్ కేసులో డబ్బులు చంద్రబాబు అకౌంట్ కి కానీ, ఆయన బంధువుల అకౌంట్లలో కానీ షెల్ కంపెనీల్లో కానీ డబ్బులు వెళ్లాయా అని లోకేష్ స్పందించారు. జగన్ పైన 38 కేసులున్నాయి. అందులో సీబీఐ, ఈడీ కేసులున్నాయన్నారు. బాబాయ్ కేసులో దోషుల్ని జగన్ కాపాడుతున్నారన్నారు. అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేయడానికొస్తే శాంతిభద్రతల సమస్య చూపించి కాపాడారన్నారు. నేరస్తుల్ని టీటీడీ మెంబర్లను చేశాడన్నారు. జగన్ అవినీతి బురదను ఏపీలో నాయకులందరిపైనా రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని లోకేష్ విమర్శించారు.చంద్రబాబుపై అవినీతి ముద్ర పడలేదని, జగన్ సైకో తత్వం బయటపడిందని లోకేష్ విమర్శించారు. స్కిల్ కేసు ఓ ఫేక్ కేసు. ఈ కేసులో చంద్రబాబుకు డబ్బులొచ్చినట్లు ఎక్కడా ప్రభుత్వం చూపలేకపోయిందన్నారు. 2013లో అప్పటి గుజరాత్ సీఎంగా మోడీ ఉన్నప్పుడు ఇదే ప్రాజెక్ట్ గుజరాత్ లోనూ అమలు చేశారన్నారు. ఇదే కంపెనీ సీఈవోలు అప్పుడు గుజరాత్ లోనూ సంతకాలు చేశారు. గుజరాత్ సహా 7 రాష్ట్రాల్లో ఇదే ప్రాజెక్ట్ అమలవుతోందన్నారు. నిరుద్యోగులకు నైపుణ్యాల అభివృద్ధితో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టుఅమలుచేశామన్నారు. దీంతో దాదాపు 2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.ఈ ప్రాజెక్టు అమలు చేసింది ప్రేమ్ చంద్రారెడ్డి, అమలు చేసింది అజయ్ కల్లం రెడ్డి, ఈ ప్రభుత్వం లో సలహాదారులుగా ఉన్న వీరిద్దరిపై ప్రభుత్వం ఏ కేసూ పెట్టలేదని లోకేష్ విమర్శించారు. 2021లోనే కేసు పెట్టినా రెండేళ్లలో ఛార్జిషీట్ వేయలేకపోయారు. దీనర్థం తప్పు జరగలేదన్నారు. ఈడీ కేసులోనూ మనీలాండరింగ్ జరగలేదని తేల్చేశారన్నారు. చంద్రబాబుకు డబ్బులు ఎక్కడ వచ్చాయో ఇప్పుడైనా నిరూపించాలని ప్రభుత్వానికి సూటి ప్రశ్న వేశారు. ఆధారాలతో పలానా ఖాతాకు, పలానా షెల్ కంపెనీకి డబ్బులొచ్చాయని నిరూపిస్తారా అని అడిగారు.

ప్రజల తరఫున పోరాడుతున్నాం, ఏ తప్పూ చేయలేదన్నారు. ఎన్నిసార్లు జైలుకు పంపుతారో పంపుకోండన్నారు. మా పోరాటం మాత్రం ఆగదన్నారు. 43 వేల కోట్లు దొబ్బి బయట తిరుగుతున్నారు, సొంత బాబాయ్ ను చంపిన అవినాష్ రెడ్డి బయట తిరుగుతున్నాడన్నారు. దొంగ కేసులు పెడితే నోర్మూసుకుంటాం అనుకుంటున్నాడన్నారు. నేను వదలిపెట్టను, ప్రజల్లోకి వెళ్తాను, ఈ ప్రభుత్వాన్ని వెంటాడుతాను, అప్పటివరకూ పోరాటం ఆపనన్నారు. చంద్రబాబును అరెస్టు చేస్తారని మంత్రులు ముందే చెప్పారన్నారు. మీ లోకేష్ ను కూడా అరెస్టు చేస్తామని మంత్రులు ఇప్పుడు చెప్తున్నారని, రాజమండ్రిలోనే ఉన్నా, ఎక్కడా పారిపోలేదన్నారు.

# చంద్రబాబు హౌస్ అరెస్టు పిటిషన్‌లో ట్విస్ట్

వాదనలు వినిపించిన ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని, జైల్లో పూర్తి స్థాయి భద్రత కల్పించామని న్యాయస్థానానికి తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పోలీసు భద్రత ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.పోలీసులు 24 గంటలూ విధుల్లోనే ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేశామని న్యాయస్థానానికి తెలిపారు.

రాజమండ్రి సెంట్రల్ జైలులో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అక్కడికి బయటి వారెవరూ రాలేరని వివరించారు.ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల చంద్రబాబు నాయుడిని హౌస్ రిమాండ్‌కు అనుమతించవద్దని న్యాయస్థానాన్ని ఏజీ కోరారు. జైలులో చంద్రబాబుకి ప్రత్యేక గది కేటాయించామని సీసీ కెమెరాల పర్యవేక్షణ కొనసాగుతోందని వివరించారు. చంద్రబాబు భద్రతపై తీసుకున్న చర్యలపై జైళ్ల శాఖ డీజీ ఆదేశాల లేఖను కోర్టుకు సమర్పించారు.జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నిందితుల భద్రతా బాధ్యత ప్రభుత్వానిదేనని చంద్రబాబు కోరిన విధంగా కోర్టు ఆదేశాల మేరకు చంద్రబాబుకి ఇంటి భోజనం, మందులు అందుతున్నాయని ఏజీ తెలిపారు. గృహ నిర్బంధం పిటిషన్ డిస్మిస్ చేయాలని ఈ పిటిషన్‌ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని వాదించారు.

### రాజకీయ కారణాలతోనే అరెస్టు - లాయర్ వాదనలు

చంద్రబాబును రాజకీయ కారణాలతో అరెస్ట్ చేశారని, ఎఫ్ఐఆర్ లో హడావుడిగా పేరు చేర్చి అరెస్ట్ చేసేలా కుట్ర చేశారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. నంద్యాలలో అరెస్ట్ చేసిన చంద్రబాబును ఆదివారం (సెప్టెంబర్ 10) ఉదయం ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు. చంద్రబాబు తరఫున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించగా, సీఐడీ తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా వాదనలు జరిగిన తరువాత చంద్రబాబుకు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది కోర్టు. అనంతరం పోలీసులు చంద్రబాబును రోడ్డు మార్గంలో రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

### ఇంటి భోజనానికి కోర్టు అంగీకారం

చంద్రబాబుకు ఇంటి భోజనం అందించడానికి కోర్టు ఆదివారమే అంగీకరించడంతో సోమవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు చంద్రబాబుకు బ్రౌన్ రైస్, పన్నీర్ కూర, బెండకాయ వేపుడు, పెరుగు పంపించారు. ఆయన వయసును దృష్టిలో ఉంచుకుని సహాయకుడితో పాటు ప్రత్యేక సదుపాయాలు కల్పించారు.

# 'హరితహారం' అద్భుత ఫలితాలను ఇస్తోంది

ప్రాధాన్యాన్ని పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడిన వెంటనే కార్యాచరణ ప్రణాళికలను రూపొందించిందని తెలిపారు. కేవలం దశాబ్ద కాలంలోనే ప్రభుత్వ నిబద్ధత, పట్టుదలకు తగిన ఫలితాలను నేడు చూస్తున్నామని అన్నారు. ఇటీవల అనేక నిర్మాణ కార్యకలాపాలతో కాంక్రీట్ జంగిల్ గా అవతరించిన నగరంలో పచ్చదనాన్ని పెంపొందించినందుకు ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హార్టికల్చర్ అందించే "వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు - 2022"ను హైదరాబాద్ నగరం గెలుచుకుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లే గ్లోబల్ వార్మింగ్ ను ఎదుర్కొంటున్నామని చెప్పారు. మన కోసం, భవిష్యత్ తరాల కోసం భూగోళాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అటవీశాఖకు చెందిన 22 మంది అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని కేసీఆర్ పేర్కొన్నారు. "అడవులను కాపాడే మిషన్ మోడ్ లో విధులు నిర్వర్తించిన అమరవీరులకు నా హృదయపూర్వక నివాళులు.. వారి నిబద్ధత మనందరికీ స్ఫూర్తిదాయకం. వారి ఆకాంక్షలను సజీవంగా ఉంచడానికి మనమందరం 'జంగిల్ బచావో - జంగిల్ బడావో' నినాదాన్ని అత్యంత అంకితభావంతో సాధించాలి. ఈ దిశగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని" పిలుపునిచ్చారు.

# దొంగే దొంగ అన్నట్లుంది కేటీఆర్ తీరు

అవసరాల కోసం వాడుకుంటున్నారని, మొత్తానికి బందిపోట్ల రాష్ట్ర సమితి రాష్ట్రం మొత్తాన్ని దోచేసుకుంటోందని ఆరోపించారు. ఈ మేరకు ఆమె సోమవారం ఎక్స్ (ట్విట్టర్)లో ఓ పోస్టు పెట్టారు. "దొంగే దొంగా దొంగా అన్నట్లుంది మంత్రి కేటీఆర్ తీరు. విచ్ఛిన్నకర శక్తులను తిప్పికొట్టాలని చెప్పే దొర గారు.. కుటిల యత్నాలతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన అసలైన శక్తులు మీరే కదా. బంగారు తునకపై 5 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేసి పెట్టిన శక్తులు మీరే. రాష్ట్రం నెత్తిన అప్పులు మోపి లక్ష కోట్లు కాజేసిన శక్తులు మీరే. 9 ఏళ్లలో 8 వేల మంది రైతులను, ఉద్యోగాలు అని చెప్పి వందల మంది నిరుద్యోగులను, పొట్టన పెట్టుకున్న అతీత శక్తులు మీరే. రాష్ట్రం పేరు చెప్పి వేల ఎకరాలు కాజేసిన భూ బకాసుర శక్తి మీరే. తెలంగాణ నినాదాన్ని వక్రీకరించి, నీళ్లను ఫామ్ హౌజ్ కి పారించి, నిధులను సొంత అవసరాలకు తరలించి, నియామకాలను కుటుంబానికే ఇచ్చుకున్న బంది పోట్ల రాష్ట్ర సమితినే ఈ రాష్ట్రానికి విచ్ఛిన్నకర శక్తి. ప్రజల సొమ్ముతో స్వార్థ రాజకీయాలు చేస్తూ, ఉజ్వల తెలంగాణ చరిత్రను పూర్తిగా పక్కదారి పట్టించి, ఉద్యమ కారులను అణగదొక్కి, తెలంగాణ జీవనాడిని కలుషితం చేసిన మీరే అసలైన అవకాశవాదులు" అని వైఎస్ షర్మిల ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# చంద్రబాబుపై మరో కేసు

దాఖలు చేసింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో పీటీ వారెంట్ వేసిన సీఐడీ.. చంద్రబాబును విచారించాలని కోరింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు కేసులో చంద్రబాబుతో పాటు మాజీ మంత్రులు నారాయణ, లోకేశ్ పేర్లను సైతం చేర్చింది. ఇందులో ఏ-1గా చంద్రబాబు, ఏ-2గా నారాయణ, ఏ-3గా లింగమనేని రమేశ్, ఏ-4 లింగమనేని రాజశేఖర్, ఏ-5గా అంజనీ కుమార్, ఏ-6గా లోకేశ్‌లపై కేసు నమోదు చేసింది. ఈ కేసు దర్యాప్తును సీఐడీ విచారణను వేగవంతం చేసింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పులు చేశారని మంగళగిరి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఈ ఏడాది మే 10న ఏపీ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 420, 166, 34, 26, 37, 120 బీ వంటివి ఇందులో చేర్చారు. రామకృష్ణ హౌసింగ్, హెరిటేజ్ ఫుడ్స్, ఎల్ఈపీఎల్ ప్రాజెక్ట్స్, లింగమనేని అగ్రికల్చర్ పామ్స్, జయని ఎస్టేట్స్‌కు లబ్ధి కలిగించేలా ఇన్నర్ రింగ్ అలైన్‌మెంట్స్ మార్చారని రామకృష్ణారెడ్డి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ మంత్రి నారాయణకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డుపై గతేడాదే చంద్రబాబుపై కేసు నమోదయ్యింది.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి

చేరారు. సీతా దయాకర్ రెడ్డితో పాటు మరికొందరు నేతలు, ఆమె అనుచరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రేవంత్ రెడ్డి. టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, డీసీసీ అధ్యక్షుడు జి.మధు సుధన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దివంగత ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి భార్యనే ఈ సీతా దయాకర్ రెడ్డి. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర, మక్తల్, నారాయణపేట నియోజక వర్గాలకు చెందిన దయాకర్ రెడ్డి అనుచరులు, కుమారులు కొత్త కోట సిద్ధార్థ రెడ్డి, కార్తీక్ రెడ్డిలతో కలిసి గాంధీ భవన్‌కు వచ్చి ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

### కాంగ్రెస్ లో చేరినా టిక్కెట్ లభించేనా.?

దయాకర్ రెడ్డి కుటుంబానికి మక్తల్, దేవరకద్రల్లో పెద్ద ఎత్తున అభిమానులు, మద్దతుదారులు ఉన్నారు. భార్యాభర్తలు, సీతా దయాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డిలు పలు ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు సీతా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ ఆమెకు కాంగ్రెస్ టికెట్ ఇస్తుందా అనేది కష్టమే అన్న వాదన వినిపిస్తోంది.

### ఉమ్మడి మహబూబ్ నగర్ లో కీలకమైన దయాకర్ రెడ్డి దంపతులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయాల్లో దయాకర్ రెడ్డి దంపతులు కీలకంగా వ్యవహరించారు. అమరచింత నియోజకవర్గం నుంచి దయాకర్‌రెడ్డి 1994, 1999 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజక వర్గాల పునర్విభజనతో 2009లో మక్తల్ నుంచి గెలుపొందారు. దయాకర్ రెడ్డి భార్య సీతా దయాకర్ రెడ్డి 2002లో మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. 2009లో కొత్తగా ఏర్పాటైన నియోజకవర్గం దేవరకద్ర నుంచి ఆమె ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో భార్యభర్తలు ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలోకి అడుగుపెట్టి రికార్డు సృష్టించారు. 2018 ముందస్తు ఎన్నికల్లో మహా కూటమిలో భాగంగా మక్తల్ నుంచి పోటీ చేసినా ఓటమి పాలయ్యారు.

### టీడీపీని వీడుతూ కంటతడి..

సుదీర్ఘకాలం దయాకర్ రెడ్డి దంపతులు టీడీపీలో కొనసాగారు. అయితే గత ఏడాది వీరు టీడీపీని వీడారు. టీడీపీతో తమకు ఉన్న అనుబంధం గుర్తు చేసుకుని మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట దయాకర్‌రెడ్డి, సీతా దయాకర్‌రెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడటంతో ఏదో ఓ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. మక్తల్, దేవరకద్ర రెండు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి దంపతులకు మంచి పట్టు ఉందని వారిని ప్రధాన పార్టీలు గతేడాది ఆహ్వానించారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్ నెలలో దయాకర్ రెడ్డి కన్నుమూశారు. దయాకర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు చంద్రబాబు.

# మెడికల్ కాలేజీల్లో "స్థానిక రిజర్వేషన్"

నెలకొల్పిన 34 వైద్య కళాశాలల్లోని 8,215 సీట్లలో ఆలిండియా రిజర్వేషన్ 15 శాతం, స్థానికులైన తెలంగాణ విద్యార్థులకు 85 శాతం సీట్లు తెలంగాణ వారికేనని అందులో స్పష్టం చేసింది. ఈ మేరకు జీవో 72ను సవాల్ చేస్తూ పలువురు ఏపీ విద్యార్థులు పిటిషన్ వేశారు. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు తాజాగా తీర్పును వెల్లడించింది.

ఏపీ విద్యార్థుల పిటిషన్‌లను కొట్టివేసింది.ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్లను ఏపీకి చెందిన విద్యార్థులకు ఇవ్వరాదనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. తెలంగాణ నిర్ణయంతో ఏపీ స్టూడెంట్లు నష్టపోతారని పేర్కొంటూ, తమ పిటిషన్ను విచారణ చేయాలంటూ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ను కోర్టు విచారించింది. వైద్య కళాశాలల్లో కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని వంద శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేస్తూ వైద్యారోగ్యశాఖ ఇచ్చిన జీవో 72ను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో కొత్తగా పెట్టిన వైద్య కళాశాలల్లోని సీట్లలో అన్‌రిజర్వ్‌డ్ కోటాను ఎత్తివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర విభజనకు ముందుకు ఉన్న కళాశాలల సీట్లకు మాత్రమే అన్ రిజర్వ్‌డ్ కోటా పరిమితం చేసింది.

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, ఆర్టికల్ 371డి నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్ మెడికల్ కాలేజెస్ అడ్మిషన్ నిబంధనల్లో ప్రభుత్వం సవరణ చేసింది. ఇందుకు సంబంధించిన జీవోను వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ ఇటీవల జారీ చేశారు. దీని ప్రకారం 2014 జూన్ 2 తర్వాత రాష్ట్రంలో ఏర్పాటైన ప్రభుత్వ/ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ (కన్వీనర్) కోటాలోని సీట్లన్నీ తెలంగాణ విద్యార్థులకే చెందుతాయి. ఇన్నాళ్లూ ఈ కాలేజీల్లోని 85శాతం సీట్లే స్థానిక విద్యార్థులకు ఉండగా మిగిలిన 15శాతం అన్ రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉండేవి. వీటికి తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పోటీపడేవారు. తాజా సవరణతో కన్వీనర్ కోటా సీట్లన్నీ రాష్ట్ర విద్యార్థులకే దక్కనున్నాయి.

# జమిలి ఎన్నికల వెనుక భారీ ప్లాన్

మిజోరంలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ఐదు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఈ ఎన్నికలు నిర్వహించి ఓడిపోతే ఈ ప్రభావం వచ్చే ఏడాది జరిగే లోక్ సభ ఎన్నికలపై పడటం ఖాయం. దీంతో ఎలాగైనా ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల్ని వచ్చే ఏడాదికి వాయిదా వేసి దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని సుప్రీం న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వెల్లడించారు.భారత్ వంటి ప్రజాస్వామ్య దేశంలో మధ్యలో ఓ ప్రభుత్వం మెజార్టీ కోల్పోతే కుప్పకూలుతుందని, అటువంటప్పుడు జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఎలాంటి లాభం ఉండబోదని ప్రశాంత్ భూషణ్ వెల్లడించారు. అలాగే జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చినప్పుడు రాష్ట్రపతి పాలన విధించాల్సి ఉంటుందని, అది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని ఆయన వ్యాఖ్యానించారు. అదే జరిగితే మనం ప్రజాస్వామ్యం నుంచి అధ్యక్ష తరహా పాలన వైపు మళ్లాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం కేంద్రం పార్లమెంటులో చట్ట సవరణకు సిద్ధమవుతోందన్నారు. రాజ్యసభలో ప్రస్తుత ప్రభుత్వానికి మెజారిటీ లేదని, ఆ విషయం తెలిసీ జమిలి ఎన్నికల వ్యూహానికి తెరలేపుతోందని ప్రశాంత్ భూషణ్ విమర్శించారు. ఐదు రాష్ట్రాల్లో బీజేపీ ఓడిపోబోతోందని తేలిపోయిందని, అందుకే అక్కడ ఎన్నికలు వాయిదా వేసి ఏకంగా సార్వత్రిక ఎన్నికలతో కలిపేసి జమిలి ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఉందన్నారు. ఆయా రాష్ట్రాల్లో అప్పటివరకూ రాష్ట్రపతి పాలన విధిస్తారని ప్రశాంత్ భూషణ్ జోస్యం చెప్పారు.

# కక్షపూరింతంగానే అరెస్టు

**మదనపల్లె** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడిని కక్ష పూరితంగానే వైసిపి ప్రభుత్వం అరెస్టు చేసిందని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి ఆరోపించారు. సోమవారం మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాసు చౌదరి మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ స్కాంకు సంబంధించి నాలుగున్నర సంవత్సరాల పాటు కాలం వెళ్లదీసిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేయడానికే చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసిందన్నారు. ఈ అక్రమ అరెస్టును ఖండిస్తూ భవిష్యత్తులో ఏ పార్టీ వారిని అక్రమంగా అరెస్టు చేసినా జనసేన పార్టీ వారికి అండగా ఉంటుందని చెప్పారు.

## దర్యాప్తులో భాగంగా చంద్రబాబు అరెస్టు

కాకినాడ

రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్, రాజకీయ కక్ష్య సాధింపు చర్య అనడం సబబు కాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డవలప్మెంట్ పేరిట జరిగిన అవినీతిపై 2017 నుండి కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణను ప్రారంబించాయని ఆయన గుర్తు చేసారు. దర్యాప్తు పరిణామ క్రమంలో భాగంగా చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. కాకినాడ రమణయ్యపేట వైద్యనగర్లో గల తన క్యాంపు కార్యాలయంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మీడియాతో మాట్లాడారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, వైసిపి నాయకులు పుల్ల చందు, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శునక ఆనందం పొందడానికే ఈ కక్ష సాధింపూ



**కౌతాళం** చంద్రబాబు అరెస్టు, రిమాండ్ ఇవన్నీ శునకా ఆనందం పొందడానికే అని ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు ఆని రాజకీయ కక్ష్య కోసమే జరిగినవని టిడిపి నాయకులు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడి వప్ప గౌడ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటపతి రాజ్ జనసేన మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. చంద్రబాబును రిమాండ్ తరలింపునకు నిరసనగా మండలము లో ప్రశాంతం గా బంద్ ను, హోటల్, కిరణ్ షాపులు, ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలలు పాక్షికంగా పిలునిచ్చారు. వారు మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు మీద అవినీతి బురద చల్లడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి వైసిపి ప్రభుత్వం తూట్లు పొడిచిందని దుయ్య బట్టారు. జగన్మోహన్ రెడ్డి అన్నట్టుగా తమకు కూడా ఒక సమయం వస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటపతి రాజు టిప్పు సుల్తాన్, జనసేనా నాయకులు రమంజీ నెయులు, కోట్రేస్ గౌడ్ ,రాజబాబు, మంజునాథ, రమేశ్, నరసప్పా మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణమే చర్యలు

**జగిత్యాల** జిల్లాప్రజల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు.సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ బిఎస్ లత, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి 25 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి కష్టపడి తమ సమస్య లపైన వినతులను ఇవ్వడానికి ప్రతీ సోమవారం కలెక్టరెట్ కి ప్రజలు వస్తుంటారని ఆయా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టందుకు ఎల్లప్పుడూ వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తోపాటు గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించే విషయం లో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు.ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరెట్ లో జరిగే ప్రజావాణి కి వచ్చే ప్రజలపట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడు సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ ప్రజావాణిలో సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణమే చర్యలు

**జగిత్యాల** జిల్లాప్రజల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు.సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ బిఎస్ లత, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి 25 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి కష్టపడి తమ సమస్య లపైన వినతులను ఇవ్వడానికి ప్రతీ సోమవారం కలెక్టరెట్ కి ప్రజలు వస్తుంటారని ఆయా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టందుకు ఎల్లప్పుడూ వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తోపాటు గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించే విషయం లో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు.ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరెట్ లో జరిగే ప్రజావాణి కి వచ్చే ప్రజలపట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడు సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ ప్రజావాణిలో సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఉద్రిక్తత

**కాకినాడ** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో కాకినాడ జిల్లాలో పోలీసులు ఎక్కడిక్కడే టిడిపి నాయకులను, మాజీ ఎమ్మెల్యేలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లుకు తరలించడంతో జిల్లా వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబుల అరెస్టుల కు నిరసనగా కాకినాడ జగన్నాధపురంలో టిడిపి శ్రేణులు నల్లబ్యానర్ తో భారీ ర్యాలీని చేపట్టారు. పోలీసులు టిడిపి నాయకులను అడ్డుకొని.. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు గదుల సాయిబాబా, చిక్కాల సత్యవతిలు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆరాచక పాలన కొనసాగుతుందని విమర్శించారు. అరెస్టులతో ప్రజా పోరాటాలను అడ్డుకోలేరని వారు ప్రభుత్వ తీరు పై ధ్వజమెత్తారు.

# పంచసూత్రాలతో మార్కెట్ని మార్చేస్తా

## - తలసాని శంకర్ యాదవ్

- ఇంకేముందు 12 వరకే మార్కెట్లో క్రయవిక్రయాలు.
- రైతు శ్రేయస్సు కోసం నిర్ణయం,
- కమిషన్ ఏజెంట్కి ఎక్కువ లాభం.
- మార్కెట్ యార్డు లో ట్రాఫిక్ జామ్ సమస్యే ఉండదు.
- ఖరీదారునికి కలిసొచ్చే సమ
- యం, తాజా కూరగాయలు.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో ఈరోజు ఉదయం శ్రీ సిద్ధి, బుద్ధి గణేష్ ఆలయం లో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరైనఏఎంసీ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్.బోయిన్పల్లి మార్కెట్అస్తవ్యస్తంగా తయారైంది.వీలైనంత వరకు మార్కెట్లో మార్పులు తీసుకురావాల్సిన బాధ్యతమనపై ఎంతైనా ఉందని శంకరన్న కమిటీ లో చర్చించారు.ముఖ్యంగా గతంలో మోండా మార్కెట్లో కమిషన్ ఏజెంట్లుసమయానికి, నిబద్ధతతో వ్యాపార లావాదేవీలు నిర్వహించడం వల్ల ఏడు పదులు దాటినఉత్సాహంగా ఉల్లాసంగా గడుపుతూ, ఆనందంగా ఉండేవారు.మన పెద్దలు చూపించిన దారిలో నడవాలంటే ఏజెంట్లుచేయాల్సిన మొట్టమొదటి పనిబోయిన్పల్లి మార్కెట్ ఉదయం“12”వరకే వ్యాపార లావాదేవీలు నిర్వహించాలి, అప్పుడే రైతన్నకి గిట్టుబాటు ధర, మనము సమయంలోపే సరుకు విక్రయాలు జరగడం వల్ల ఆరోగ్యంపరంగా బాగుంటాం.ప్రస్తుతం మార్కెట్లో కమిషన్ ఏజెంట్లు వ్యాపారం సమయపాలన లేకుండా వ్యాపారులు నిర్వహిస్తున్నారు .ఇదే విధంగా వ్యాపారం చేస్తే అసిడిటీ వల్ల సర్వరోగాలు మనచెంతకు చేరుతాయని కమిటీ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.అందరూ ఉదయం “12”గంటల వరకే వ్యాపార లావాదేవీలు నిర్వహించడం ద్వారా అటు రైతుకు, ఇటు కమిషన్ ఏజెంట్కి బహు లాభమని ఇదే విధంగా ఐక్యంగాఅందరూ ముందుకు పోతే అన్ని శుభ శకునాలే , వీలైనంత వరకు అందరం కలిసి ఒకే తాటి పై నడుస్తే భవిష్యత్తు ఫలాలు అద్భుతంగా ఉంటాయని మరోసారి శంకరన్న తన ఆలోచనలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు.సమావేశంలో పాల్గొన్నఅసోసియేషన్ సభ్యులు అధ్యక్షుని సూచనలు భావితరాలకు వారసత్వంగా ఇచ్చే ఆరోగ్య ఫలాలు కాబట్టి శంకరన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,ఇలా ఉదయం “12”గంటలకుజరిగే వ్యాపారం వల్ల ఖరీదుదారులకు తాజా కూరగాయలురాను పోను సమయం ఆదా అవుతుంది.ఇక అసలైన విషయం ఏమిటంటే అందరూ ఇబ్బందులకు గురి చేసే అంశం“ట్రాఫిక్ జామ్ “దాని నుంచి బయటపడాలి అంటే ఉదయం మార్కెట్ ఒక్కటే దారి.బోయిన్పల్లి మార్కెట్లో నిత్యం మనకందరికీ నరకం చూపిస్తున్న ట్రాఫిక్ సమస్య ఇంకేముందుఉండదు అనడానికి ఈ నిర్ణయం ఓ ఔషధం.మార్కెట్కి వచ్చేఖరిదారులు ఉదయం వస్తారు,కొనాల్సిన కూరగాయలు కొనుగోలు చేస్తారు,గంట వ్యవధిలోవారి గమ్యం చేరుకుంటారు.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్కూరగాయల మార్కెట్కి భగవంతుడు ఇచ్చిన వరంఏమి టంటే చేవెళ్ల నుంచి మొదలు పెడితే బోయిన్పల్లి మార్కెట్ వరకు “వీధి పోటు”ఉంది అదేమనకి “శ్రీ రామ రక్ష”అందుకే అందరూ కలిసి ఒకే అంటే ఈ “పంచసూత్రాలు”అమలు చేస్తాం అన్నారు శంకర్ యాదవ్.అలాగే రాబోయే రోజుల్లో మార్కెట్లో కమిషన్ ఏజెంట్లుముఖ్యంగా పాటించాల్సిన నియమాలు: ప్రతి దుకాణం యజమాని ఒకే ధర్మ కాంటాతో వ్యాపారం నిర్వహించాలి.లేని పక్షంలో అసోసియేషన్మరోసారి ఆలోచించాల్సిన పరిస్థితి తేకండి.ఈ నిర్ణయాలుఅందరి శ్రేయస్సు కోసమే తప్పమరొకరికి ఇబ్బందులకు గురిచేయడం కాదు.ఏదేమైనా రేపుపంతొమ్మిది తారీఖున వినాయక చవితి ని ఘనంగా నిర్వహించాలని తలసాని శంకర్ యాదవ్ తనదైన శైలిలో అభిప్రాయం వ్యక్తం చేశారు.

## గృహనిర్బంధంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులు



**పత్తికొండ** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసి రిమాండ్ పంపడంతో తెలుగుదేశం నాయకులు పత్తికొండ పట్టణంలో ఆందోళన కార్యక్రమం టిడి డి కళ్యాణ మండపం ఎదురుగా టైర్లు, పెట్రోల్ పోసి అంటించారు,డౌన్ ద బ్లడీ సీఎం, సీఎం డౌన్ డౌన్, వుయ్ వాంట్ జస్టిస్, ఇదేమి రాజ్యం ఇదేమిరాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ సైకో పోవాలి సైకిల్ రావాలంటే, అంటూ ధర్నా కార్యక్రమం చేస్తుండగా 35 మంది టిడిపి నాయకులు ను సోమవారం అదుపులోకి తీసుకున్నారు, అనంతరం పత్తికొండ పట్టణంలో ఎటువంటి అలజడలు అశాంతి జరగకుండా తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులైన కె. ఈ. శ్యాం బాబు, సాంబశివారెడ్డి, తిరుపాలు, ప్రమోద్ కుమార్ రెడ్డి లను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పోలీసులు టిడిపి నాయకులకు నోటీసులు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.బంద్ కారణంగా పత్తికొండ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్పి ఆదేశాల మేరకు ఈరోజు తెల్లవారుజాము నుండి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసి, పత్తికొండ టౌన్ లో స్వయంగా బందోబస్తు విధులను పర్యవేక్షిస్తున్న సీఐ మురళీమోహన్ కృష్ణ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మండలంలో అన్ని ప్రధాన రహదారులపైన, ముఖ్య కూడళ్లలో, బస్టాండ్ లలో, రైల్వే స్టేషన్ లలో, ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెట్లు, పెట్రోలింగ్ ఏర్పాట్లు చేసి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఏ విధమైన అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించడం జరిగింది.

## భైంసాలో సీఎం జగన్ దిష్టి బొమ్మ దగ్ధం

**నిర్మల్** నిర్మల్ జిల్లా సా లో టిడిపి ,జనసేన పార్టీలు ఆందోళనకు దిగాయి. చంద్ర బాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా సీఎం జగన్ దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. సీఎం జగన్, చంద్ర బాబు నాయుడు పట్ల కక్ష సాధింపు చర్యలు చేపట్టారు. రాబోయే రోజుల్లో జగన్ కు ప్రజలే బుద్ధి చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

# కాసులు పెట్టుడు అక్రమ నిర్మాణాలు కట్టుడు

**కాప్రా సర్కిల్ జోరుగా అక్రమ నిర్మాణాలు**
**చోద్యం చూస్తోన్న టౌన్ ప్లానింగ్ అధికారులు**
**అక్రమ నిర్మాణాలకు అధికారుల, కార్పొరేటర్ల అండదండలు**









నాచారం (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలోని పలు డివిజన్లలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు పట్టించుకోవటం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మకై దండుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. నాచారం, మల్లాపూర్ డివిజన్ ల్లోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవు. ఒకటి, రెండు నిర్మాణాలకు అనుమతులు తీసుకుని ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. మల్లాపూర్ ఎస్ వి నగర్ లో రాయల్ మటన్ దుకాణం సమీపంలో ఇంటి నెంబర్ 1-16/93 ఎదురుగా రెండు అక్రమ నిర్మాణాలు జరుగున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఆదనపు అంతస్తుల నిర్మాణాలు, సెట్ బ్యాక్ లు లేకుండా వెలుస్తున్న భవనాలతో పాటు, కమర్షియల్ గా మార్చి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాచారం అన్నపూర్ణ కాలనీ వీధి నెంబర్.3 లో ఇంటి నెంబర్ 7-12/41 ఎదురుగా, వీధి నెంబర్ 2, భవాని నగర్ పక్కింటి నెంబర్ 4-1-106, ఈ భవన నిర్మాణదారుడు టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కనీసం పర్మిషన్ కాపీ చూపించకపోగా తనకు రాజకీయ పలుకుబడి ఉందని స్థానిక కార్పొరేటర్ అండదండలు ఉన్నాయంటూ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారన్న నిదర్శనంగా నిలుస్తున్నాయి. నాచారం లో విచ్చల విడిగా నిర్మాణాలు కొనసాగుతున్న ఇటు వైపు టౌన్ ప్లానింగ్ అదికారులు కన్నెత్తి చూడకపోవటం లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వ్యవహారంలో న్యాక్ ఇంజనీయర్లదే హావా కొనసాగుతోంది. పత్రికలో కథనాలు వచ్చిన నాకు ఇంజనీర్లు సెక్షన్ ఆఫీసర్ రామచందర్, ఏసిపి గిరి రాజ్ కూల్చివేతలు చేయకపోవడం ఏమిటని లంచాలు తీసుకుంటే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశామని అధికారులు చేతులు దులుపుకుంటున్నారు కానీ నోటీసులకు సంబంధించిన వివరాల ఆధారాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు అమ్యమాలు అప్పజెప్పి చేసుకుని దర్జాగా ఆడ్డగోలు నిర్మాణాలు చేపడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మున్సిపల్ ఆదాయానికి బారీగా గండీపడుతున్నా ఉన్నత అధికారులు మాత్రం ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదు. కాప్రా సర్కిల్ పట్టణ ప్రణాళికాధిక విభాగం అవినీతి పనితీరుకు సర్కిల్ పరిధిలో వెలుస్తున్న ని ర్మా ణా లే

ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణదారులు

అధికారులు న్యాక్ ఇంజనీర్లు మీడియాకు చూపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# పత్తాలేని ఫుడ్ ఇన్స్పెక్టర్, మెడికల్ ఆఫీసర్

- ఆశుభ్రానికి నిలయంగా రెడ్డి టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్
- ట్రేడ్ లైసెన్ లేదు, ఫుడ్ లైసెన్ లేదు ఓన్లీ మామూళ్లే
- కాసుల వర్షంలో కళకళలాడుతున్న శానిటేషన్ సూపర్వైజర్
- డ్యూటీ చేసేది లేదు, చర్యలు తీసుకునేది లేదు, లంచాలే నా.?




తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ పరిధిలో అనుమతులేని హోటల్లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో అశుభ్రం తాండవిస్తుంది. శానిటేషన్ అధికారుల, ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ పూర్తిగా కనుమరుగు కావడంతోపాటు నెల నెల వసూళ్లు చేస్తున్నారని టిఫిన్ సెంటర్ల కర్రీ పాయింట్ల నిర్వాహకులు అసలు నాణ్యమైన భోజనం అందించడం పక్కన పెడితే ఆశుభ్రానికి కేరాఫ్ అడ్రస్ గా మారాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తార్నాక చౌరస్తాలో రహదారిపై ఉన్న రెడ్డి టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఆశు భ్రానికి నిలయంగా మారిందని ఇందులో జిల్ల పురుగులు స్వైర విహారం చేస్తున్న యజమాని పట్టించుకోకపోవడంతో పాటు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వినియోదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ టిఫిన్ సెంటర్ కు ట్రేడ్ లైసెన్స్, ఫుడ్ లైసెన్ లేదని గతంలో అధికారులు మూసివేసిన తరువాత అధికారులకు లంచాలు ఇచ్చుకొని తిరిగి ప్రారంభించారని ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో ప్రజల ఆరోగ్యం, ప్రాణాల కంటే అధికారులకు లంచాలే ముఖ్యమైనట్లుగా జిహెచ్ఎంసి అనుమతులు లేని అనేక టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు, హోటల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వాటిలో తనిఖీలు లేవు ఫిర్యాదు చేసిన సీజ్ చేసే పరిస్థితి లేదు. దేనికైనా ఓ రేటు అంటూ లంచాలే పరమ అవధిగా అధికారులు విధులు నిర్వహించడం సిగ్గుచేటుగా మారింది. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేక లంచాలు ఇస్తున్నారు కదా అని మౌనం వహిస్తారో వేచి చూడాలి.

## నిర్లక్ష్యంగా ఫుడ్ ఇన్స్పెక్టర్, మెడికల్ ఆఫీసర్,

### శానిటేషన్ సూపర్వైజర్ విధులు ..



సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ అధికారికి, శానిటేషన్ సూపర్వైజర్ కు జీతం కంటే వచ్చే మామూళ్లే ఎక్కువ అని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు చేసిన అసలు స్పందించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో పుట్టగొడుగుల అనుమతులు లేని హోటల్ లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు పుట్టుకొస్తున్న శానిటేషన్ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఏమాత్రం పట్టించుకోరని అసలు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఫోన్ కూడా ఎత్తరని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్యూటీ పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వీళ్ల వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ఇలాంటి అధికారులను డ్యూటీ నుండి పూర్తిగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

